ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

Regd. No. 2-303

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విదేశం ద్వారా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర్ధ సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 50 అంగుళాల వరకు కాలం అంగుళానికి		4.00
కంట్రాక్టు 100 అంగుళాల 12 నెలలకు	"	3.00
కంపెనీ, షెండర్లు, కోర్టు నోటీసులు	"	6.00
కంపెనీ అర్యుమెంటేషన్లు	"	4.00

విపరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
'ఆంధ్రభూమి'
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

నంపుటి 6 : సంచిక 42 ★ సికిందరాబాద్ 13-11-1965 శనివారం ★ 6 పేజీలు: 7 పైసలు

రొడీషియాతో ఇండియా ఆర్థిక సంబంధాల తెగతెంపులు

లోక్‌సభలో విదేశాంగ మంత్రి ప్రకటన

శ్వేతజాతి పెత్తనం నిర్మూలనలో ఆఫ్రికా సమైక్యతా సంస్థకు సంపూర్ణ మద్దతు నివ్వగలమని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 12 (యు. ఎస్. ఐ

రొడీషియాలో ప్రజల ప్రభుత్వం ఏర్పడేవరకు ఆదేశంతో ఆర్థిక సంబంధాలన్నింటిని పూర్తిగా తెగతెంపులు చేసుకొంటున్నట్టు లోక్‌సభలో విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు ప్రకటించారు.

రొడీషియాలో ఇండియాన్ స్మిత్ మైనారిటీ శ్వేతజాతి ప్రభుత్వం ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించుకొనడాన్ని గురించి సభలో ప్రకటనచేస్తున్న మంత్రి పై విషయాన్ని ప్రకటించారు.

దౌత్యసంబంధాలు తెగతెంపులు చేసుకొనడంతోపాటు ఆర్థిక సంబంధాలు కూడా తెగతెంపులు చేసుకొన్నట్టు స్వరణ్ సింగ్ తెలిపారు.

"ఏకపక్షంగా అరిశారాన్ని చేపట్టించుకున్న ప్రభుత్వాన్ని మేము గుర్తించలేము" అని కూడా అన్నారు.

అంతేకాక ఆఫ్రికాలాజ్యాల సమైక్యతా సంస్థ పరిగణనలో రొడీషియా ప్రజల పోటీ ప్రభుత్వం ఏర్పడినా ఏర్పడకపోయినా ఇండియా గుర్తింపు ప్రపంచశాంతికి ప్రమాదం

రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వం ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించడం వల్ల ప్రమాదకర పరిస్థితి ఏర్పడటమే కాక, అంతర్జాతీయ శాంతికికూడా తీవ్రప్రమాదం ఏర్పడినదని ఆయన అన్నారు.

వర్ణవివక్షత దుందుడుకుతనం జాత్యహంకారం, అసహనత మనిషిని మనిషిదోపిడీచేయడంవంటి దుర్వ్యవహారాలన్ని దీంట్లో మిళితమైఉన్నాయి

ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని దిక్కరించి, బాగారకసమాఖ్యపు వివక్షతానియమాలన్నిటినీ కాలదన్ని శ్వేతజాతివారు ఈ విధంగా అక్రమంగా అధికారాన్ని చేజిక్కించుకొనడం వల్ల తీవ్రపరిణామాలు ఏర్పడగలవని ఆయన హెచ్చరించారు. ఇండియాఈ చర్యను ఖండిస్తూ రొడీషియాలోని ఆఫ్రికన్ ప్రజల పట్ల పూర్తి సమైక్యతా భావాన్ని ప్రకటిస్తున్నదని మంత్రి అన్నారు (వార్త)

బ్రిటన్‌దే బాధ్యత

రొడీషియాలో పరిణామాలకు చట్టరీత్యా రాజ్యాంగరీత్యా రాజకీయంగా సైతంగాకూడా పూర్తి బాధ్యత బ్రిటన్‌దేనని ఇండియా మొదటి నుండి వాదిస్తూ వచ్చినదని మంత్రి అన్నారు. రొడీషియా అంతర్గత వ్యవహారాలలో తాము జోక్యం చేసుకోలేమని బ్రిటన్ ప్రవేశపెట్టిన వాదాన్ని సమితి త్రోసిపారవేసినది రొడీషియాను సమితి ఎప్పుడైనా బ్రిటన్ వలసగానే భావిస్తూ వచ్చినది.

భవిష్యత్తులో కూడా స్వాతంత్ర్య ప్రభావానికి పూర్వం రొడీషియాలో ప్రజలందరికీ సమాన వోటింగ్ హక్కు లభించేటట్టు చూడవలసిన బాధ్యత బ్రిటన్‌పై ఉన్నది.

శ్వేతజాతివాదు స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటుచేసుకునే ప్రయత్నాలను భగ్నంచేయడానికి బ్రిటన్ సకల చర్యలు తీసుకోవాలనిఆయనఅన్నారు

ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటనవల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనడానికి బ్రిటన్ ఇప్పుడుకొన్న చర్యలు గైకొన్నమాట నిజమేకాని ఇవన్నీ జరుగుతూ పోయిన పర్యవసానాలకు ముందే గట్టి చర్యలు గైకొన్నట్లయితే ఈ పరిస్థితి ఏర్పడేదేకాదు.

శ్వేతజాతి తిరుగుబాటు ప్రభుత్వం 40 లక్షల మంది ఆఫ్రికన్లపై తమ ఆధిపత్యాన్ని స్థిరీకరించుకోకుండా చర్యలు గైకొనడం బ్రిటన్ బాధ్యత అనికూడా ఆయన అన్నారు.

ఈ సమస్యను ఎదుర్కొనడానికి లక్ష్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ భద్రతామండలి ఆఫ్రికా సమైక్యతా సంస్థ ఎటువంటి చర్యలు గైకొన దలచినా ఇండియా సంపూర్ణ సహకారాన్ని అందచేయడానికి సిద్ధంగా ఉన్నదని స్వరణ్ సింగ్ ప్రకటించారు. ఆఫ్రికాలోని మిత్రరాజ్యాలతో ఇండియా ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ ఉండగలదనిఆయన అన్నారు.

విదేశాంగ మంత్రి ప్రకటన పూర్తయిన తర్వాత ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయె లేచి తన కాల్ అటెన్షన్ తీర్మానాన్ని చదవడానికి అవకాశం ఇవ్వవలసినదని అన్నారు.

అప్పుడు స్పీకర్ మంత్రి ప్రకటనను కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా భావిస్తామని అన్నారు. సభ్యులు

(మిగతా 2 వ పేజీలో)



ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సమక్షంలో ఈ నెల 10వ తేదీ నగరంలో తిరుమలగిరిలోని పై మానవికదళశంకుస్థాపని చిత్రం. రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్, బ్రిగేడియర్ టి. యం. సయూజ్ కూడా చిత్రంలో ఉన్నారు

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపఎన్నిక కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబర్ 11

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపఎన్నికకు తేదీలను నిర్ణయిస్తూ ఎన్నికల సంఘం ఒక ప్రకటన చేసింది. శ్రీ కె. వెంకటకృష్ణ మరణం వలన ఏర్పడిన ఖాళీకి ఈ ఎన్నిక జరుగుతుంది. నామినేషను దాఖలు చేయటానికి అవసరమైతే ఎన్నికకూ ఈ క్రింది తేదీలను నిర్ణయించారు.

ఈ నెల 20వ తేది నామినేషన్లు దాఖలు చేయాలి నవంబరు 23న నామినేషను పరిశీలిస్తారు. నవంబరు 25లోగా అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవచ్చును. అవసరమైతే ఎన్నిక డిసెంబరు 2వ తేదీన ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటలలోగా జరుగుతుంది

రాష్ట్ర శాసనసభా వ్యవహారాల కార్యదర్శి శ్రీ టి. వి. చౌదరి రిటర్నింగ్ ఆఫీసరుగా వుంటారు. లెజిస్లేటివ్ శాఖ ఉపకార్యదర్శి శ్రీ వి. కె. విశ్వనాథం రిటర్నింగ్ ఆఫీసరకు సహాయం చేస్తుంటారు.

ఆహార పరిస్థితిపై తీవ్ర ఆందోళన

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం చర్చ వివరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 11 (యుఎన్ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పంటల పరిస్థితి పట్ల నేడు మరొకసారి ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది.

ఆహారోత్పత్తికి రైతులకు అదనంగా సహాయంచేసే భారాన్ని రాష్ట్రాలు భరించలేక పోవచ్చునని కేంద్రం ఇందుకు తోడ్పడాలని పాటియాలా మహారాణి అన్నారు.

పరతులు విధించడం జరిగితే పి ఎల్ 480 ఆహారధాన్యాలను తగ్గించగలరని శ్రీమతి సుభద్రాజోషి కోరారు. ఎటువంటి పరిణామాలు సంభవించినా సరే మనం వెనుకాడకూడదని ఆమె అన్నారు.

పైవేటు వ్యాపార సంస్థలకు వ్యవసాయం చేయడానికి అనుమతి ఇవ్వాలనే మాచనను ఆమె ఖండించారు. జమీందారీ విధానాన్ని పరోక్ష భూస్వామ్య పద్ధతిని ఇదివున్నదుర్ధరస్తుందని కాంగ్రెస్ కట్టుబడియున్న ఆర్థిక, సామాజిక విధానాలకు ఇది వ్యతిరేకమని ఆమె విమర్శించారు.

ఆహార ధాన్యాలను వదలి వాణిజ్య పంటలు పండించడానికి అనుమతించడం జరుగుతున్నదని శ్రీమతి రేణుకారే విమర్శించారు.

పేట పార్టీ సమావేశంలో గోల్డ్ బాండ్ పథకానికి శ్రీ రామ్‌శేఖర్ ప్రసాద్ సింగ్ 2వేల గ్రాములు, శ్రీ డి పాండే శ్రీ యోగేంద్రయా శ్రీ ఎవాతన్ చౌధరి చరో వెయ్యిగ్రాములు శ్రీ కె. కూరు సుబ్రహ్మణ్యం 500 గ్రాములు శ్రీ టి. యస్. విట్టాలరామన్ శ్రీ హేమరాజ్ శ్రీమతి నందిని సత్పతి చెరో 100 గ్రాములు మరి పుపెట్టడానికి వాగ్దానం చేశారు.

శ్రీమతి లలితాదేవి భువాల్కారక్షణ నిధికి బంగారుగా అజ్ఞాత సమర్పించారు. ఇలా ఆయితే వాటికి 2 లక్షల గ్రాముల బంగారాన్ని సేకరించడానికి మంత్రులు పార్లమెంటు సభ్యులు తమ విధానాలు సమర్పించాలని ప్రధానిలాల్ బహాదుర్ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌లో పాకిస్తానీ ముఠా విచ్ఛిత్తి

విధ్వంసక చర్యలకు బెడద తొలగినట్లు సాదిక్ ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 11 (పి.టి.ఐ)

విధ్వంసక కార్యకలాపాలను నిర్వహిస్తున్న పాకిస్తాని ముఠాను విచ్ఛిన్నం చేయడంవల్ల ఇప్పుడుఅటువంటిచర్యల బెడదతప్పిందని. కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నిన్నటి రోజున ఇక్కడ వక్కాణించారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కాశ్మీర్ వ్యవహారాల అధ్యయన బృందం సభ్యుల సమావేశంలో శ్రీ సాదిక్ ఉపన్యసిస్తూ, పోరాట విరమణ జరిగిన వెంటనే పాకిస్తాన్ అనుకూల వాదులు రాష్ట్రంలో మత సామరస్యానికి భంగం కలిగించి, ఉద్రిక్త పరిస్థితిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించారని చెప్పారు. రేడియోలో కొరాన్ మనుష్యుకొని, మత సంబంధమైన నినాదాలుచేసూడి రేగింపులు జరిపారు.

ఇప్పుడు పరిస్థితి ప్రశాంతంగావుంది. శాంతిభద్రతలు తిరిగి పొరంభించారు.

పాకిస్తాన్ తిరిగి చర్యలకు పూనుకోకుండా చాలాకాలంవరకుమౌనంగావుండదని ఆయన హెచ్చరించారు. రక్షణ ఏర్పాటుల సందర్భంలో ఏప్రదేశంలోనూ పాట్టు కనిపించినట్లయితే వెంటనే అట్టి లోపాలను సరిదిద్దాలని ఆయనచెప్పారు. సాయుధదుండగులను పాకిస్తాన్ తిరిగి పంపినట్లయితే పూర్వంవలెనే వారిపై వ్యతిరేక చర్యలు తీసుకొంటామని కాశ్మీర్ ముఖ్యమంత్రి హెచ్చరించారు.

స్వతంత్రపార్టీతో జనసంఘ్ ఎన్నికలపొత్తు పెదుర్కుకోదని ప్రకటన

అహమ్మదాబాద్ నవంబర్ 12

1967లో జరగబోయే సాధారణ ఎన్నికలలో జనసంఘ్ స్వతంత్రపార్టీతో పొత్తు కుదుర్చుకునే అవకాశం కనిపించలేదని భారతీయ జనసంఘ్ అధ్యక్షులు శ్రీ బలరాజ్ మధోక్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

వేరు వాణిజ్యం ఇంగ్లీషు బోధన, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ పట్ల స్వతంత్రపార్టి వైఖరిలో జనసంఘ్ విభేదించదని శ్రీమధోక్ అన్నారు.

శాస్త్రి-జాన్సన్ త్వరలో సమావేశం కావాలని పాటిల్ అభిప్రాయం

న్యూఢిల్లీ నవంబర్ 12 (పి టి ఐ)

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రధాని శాస్త్రి త్వరలో సమావేశం కావాలన్న అభిప్రాయం అమెరికాలో సర్వసాధారణంగా ఉన్నదని శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ అన్నారు.

పాలం విమానాశ్రయంవద్ద శ్రీ పాటిల్ మీడియా విలేకరులు కలుసుకొనగా ఆయన పైమాట చెప్పారు. ఉభయులు కలుసుకోవటం మంచిది—అని ఆయన అన్నారు.

శ్రీ శాస్త్రి వచ్చేనెల జాన్సన్‌ను కలుసుకోవడానికి వస్తారని అమెరికాలో తాను చెప్పినట్టు పత్రికలలో పడిన వార్త సరైనదని ఆయన అన్నారు.

"ప్రధానిని సమావేశానికి లాక్కుపోవడానికి వెనువెంటనే" అని శ్రీ పాటిల్ అన్నారు.

కాశ్మీర్ విషయంలో చాలామంది మళ్ళీ పరిశీలనగా ఆలోచించటం మొదలుపెట్టారు. ఇదేం సామాన్య విషయంకాదు అనుకూడా శ్రీ పాటిల్ అన్నారు.

భద్రతామండలి తీర్మానం లో పోరాటవిరమణ కాశ్మీర్ సమస్యాత్మక పరిష్కారానికి సంబంధించిన పేరాలు దురాక్రమణదారుమఎంతమాత్రంసమర్థించడం జరగదని స్పష్టం చేస్తున్నాయని కూడా ఆయన తెలియపేశారు.

ఇండియాతో వర్షణను పెంచవద్దని అమెరికా పైవారు హెచ్చరించిన విషయంఅందరికీ తెలిసినదేనని పాకిస్తాన్‌కు అయుబ్ సామాగ్రి రవాణా చేయరాదని సీటో సెంటో కూటములపై అమెరికా వత్తిడి తెచ్చినదని శ్రీ పాటిల్ అన్నారు

మనదేశానికి పాశ్చాత్య ప్రజాస్వామిక రాజ్యాలకు మధ్య వైమత్యం కల్పించడానికి ప్రయత్నిస్తున్న శక్తులు కూడా పై వత్తిళ్ళని నిరాకరించలేదని శ్రీ పాటిల్ అన్నారు.

21 లాట అమెరికా దేశాలలో మత దౌత్య కార్యాలయాలు పాలుగేటట్టాయని అదేశాలు ఇండియాను గురించి తెలుపుతో గోరుకున్నాయని దౌత్య కార్యాలయాలు [illegible] పేలాలని అనుచ అన్నారు.

రొడీషియాపై బ్రిటన్ ఆర్థిక ఆంక్షల విధింపు

భద్రతామండలి సమావేశానికి విజ్ఞప్తి

కాలిఫోర్నియా నవంబర్ 12

రొడీషియాపై బ్రిటన్ ఆర్థికఆంక్షలు విధిస్తూ ఉత్తర్వు చేసినట్టు లండన్ నుండి రాయిటర్ విలేకరి వార్తనిచ్చారు.

రొడీషియాకు ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించడం "వ్యాయ విరుద్ధమైన" చర్య అని ప్రధాని విల్సన్ ఖండించారు. కామన్స్ సభలో ప్రసంగిస్తూ అయిన పై విధంగా ఖండించారు అయితే రొడీషియాపై సైనిక చర్య గైకొనే విషయాన్ని మాత్రం విల్సన్ మాటాడలేదు

భద్రతామండలికి విజ్ఞప్తి

లక్ష్యరాజ్యసమితి: రొడీషియాకు ఏకపక్షంగా స్వాతంత్ర్యం ప్రకటించడం పై చర్య జరిపే నిమిత్తం భద్రతామండలి అత్యవసర సమావేశం జరపాలని బ్రిటన్ విజ్ఞప్తి చేసినట్టు ఎ. ఎఫ్. పి. విలేకరి వార్తనిచ్చారు.

పోర్చుగీస్ వలస ప్రాంతాలలోని పరిస్థితిని పరిశీలించడానికి రెండు సమావేశమవుతున్న భద్రతామండలి దానిబదులు రొడీషియా విషయాన్ని చర్చించగలదని భావిస్తున్నారు.

భద్రతామండలి సమావేశానికి పూర్వం రొడీషియా నిమిత్తం బ్రిటన్ విదేశాంగ మంత్రి స్టిబార్డ్ న్యూయార్క్ వస్తున్నట్టు లండన్‌లో అధికార వర్గాలవారు తెలిపారు.

భద్రతామండలి అత్యవసర సమావేశం ఏర్పాటుకు విజ్ఞప్తి చేయాలని సోవియట్ యూనియన్ భారత ప్రతినిధి జాతీయ ప్రతినిధి అయిన ఆర్థర్ గోల్డ్‌బర్గ్ తెలిపారు.

స్మిత్ ప్రభుత్వాన్ని ఇండియా గుర్తించదు: ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 12 (పిటిఐ)

రొడీషియాకు తనకుతానే స్వాతంత్ర్యం ప్రకటించుకున్న ఇయాన్ స్మిత్ ప్రభుత్వాన్ని ఇండియా గుర్తించబోదని ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

స్మిత్‌చర్య తీవ్రమైన పరిణామాలతో కూడినదని పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ప్రధాని అన్నారు బాధితుల ఆఫ్రికాలో తీవ్రమైన సమస్యలు నెలకొంటాయని ఆయన అన్నారు.

నేపాల్ రాజదంపతులు వచ్చేనెలనాగపూర్‌దాక

నాగపూర్, నవంబర్ 12 (యుఎన్ఐ)

నేపాల్ రాజు మహేంద్రవీర్ విక్రమ్ షా దంపతులు వచ్చే నెల 19వ ప్రత్యేక విమానంలో నాగపూర్‌కు వస్తున్నారు.

యుగోస్లావియానుండి సరఫరాలు

కొనసాగగలవని హామీ

న్యూఢిల్లీ నవంబర్ 12 (యుఎన్ఐ)

భారత-పాకిస్తాన్ సంక్షోభ సమయంలో పోరాటం ప్రజ్వరిల్లినట్టే యుగోస్లావియా భారతదేశానికి అవసరమైన సరఫరాలను కొనసాగిస్తామని ఇండియాలోని యుగోస్లావియా రాయబారి నిన్న ఇక్కడ చెప్పారు.

బ్రిటిష్ పార్లమెంట్ ఉపఎన్నికలో లేబర్ పార్టీ అభ్యర్థి గెలుపు

లండన్, నవంబర్ 12 ఎ ఎస్ పి

నిన్నజరిగిన ఎరిత్ క్రైస్ట్ చర్చ్ కౌంటీ నియోజకవర్గ ఉపఎన్నికలో లేబర్ పార్టీ అభ్యర్థి జేమ్స్ బెల్ ఫ్రిడ్ గెలుపొందడంతో పార్లమెంట్ లో లేబర్ పార్టీ మెజారిటీ రెండుకు పెరిగినది.

జేమ్స్ బెల్ ఫ్రిడ్ తనతో పోటీచేసిన కన్సర్వేటివ్ పార్టీ ప్రత్యర్థిపై 7 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

పశ్చిమబెంగాల్ అసెంబ్లీనుండి సోషలిస్టు సస్పెన్షన్

కలకత్తా, నవంబర్ 12 (పిటిఐ)

వరా కార్యక్రమానికి అడ్డువచ్చినందుకు అంతరాయం కలుగజేస్తున్నారన్న కారణంపై సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ శశికాంత్ మైత్రాను పశ్చిమబెంగాల్ అసెంబ్లీ స్పీకర్ ఒక రోజుకోసం సస్పెండ్ చేశారు.

దొంగరవాణా చారుల బృందం కాల్చులు జరపగా అత్మరక్షణకు పోలీసు కానిస్టేబులు జరిపిన కాల్పులలో ఒక స్త్రీ మరణించిన సంగతులను ముఖ్యమంత్రి విపరించగా ప్రతిపక్షసభ్యులు ముఖ్యమంత్రి ప్రకటన యథార్థాన్ని ప్రశ్నించారు.

శెబాష్, వర్తకులారా !

మీరు మా సిగరెట్లను నిల్వ చేసి అమ్ముతారు. వాటి ప్రచారానికి దోహదం చేస్తారు. కొనుగోలుదారు. ఉత్పత్తిదారునికి మధ్య మీరు వారధి వంటివారు.

మనదేశంలో సిగరెట్ మార్కెట్టులో విదేశ గుత్తవ్యాపారులు కోట కట్టుకొని కూచొనడం మూలంగా, స్వదేశీ సిగరెట్ పరిశ్రమతో సహకరించడంలో మీరు కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే యీ కష్టాలు మిమ్ము నిరుత్సాహపరచకపోగా మిమ్ము మరింత ఉత్సాహవంతులను చేస్తాయి. స్వదేశీ మనస్తత్వముగల వ్యాపారులుగా ఎన్ని ఆటంకాలూ, ఆకర్షణలూ వున్నా, స్వదేశీ పరిశ్రమకు అండగా నిలుస్తారు. మీ చిత్త స్థైర్యము, అభిమానము, మీ కృషి, మీ విజయాలు — యివన్నీ ఈ స్వదేశీ పరిశ్రమకు పునాదులవంటివి.

ఈ పరిశ్రమ ఫలించి, ఉజ్వల భావి దిశగా పురోగమించడానికి మీ సహకారమే బాటవేస్తుంది.

స్వదేశీ సిగరెట్లనే అమ్మండి !
విదేశ మారకం
పొదుపు చేయండి !



గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి., బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-42 TEL. Greens' Advtg.

కాశ్మీర్ స్వతంత్రంగా ఉండాలని అట్లీ అభిప్రాయం

లండన్, నవంబర్ 12 (రాయిటర్)

బ్రిటన్ మాజీ ప్రధాని ఎర్ల్ అట్లీ కాశ్మీర్ సమస్యపై తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ కాశ్మీర్ స్వతంత్రంగా ఉండడం మంచిదన్నారు.

అట్లీ ప్రశ్నగా ఉన్నప్పుడే ఇండియా విభజన జరిగి భారత-పాకిస్తాన్ స్వతంత్ర రాజ్యాలుగా అవతరించాయి

కాశ్మీర్‌పై యుద్ధానికి తలపడి ఉభయదేశాలు తప్పు చేశాయని ఆయన అన్నారు.

పెలిసైట్ జరగకముందుకు వెళ్ళి అలోచించాలని కాశ్మీర్ ఇండియా, పాకిస్తాన్‌లలో దేనికి చెందకుండా స్వతంత్రంగా ఉండాలని బ్రిటన్ పార్లమెంటు ఎగువ సభలో మాటాడుతూ అన్నారు.

"పెలిసైట్ అక్కడి కార్యక్రమాలు నిర్వహించుకొనడం వరకు అవసరమే కాని ఎవరికి వారు రిపోర్టులు పరిపాలన సాగించుకుంటే బాగుండేది అట్లీ సలహా ఇచ్చారు

పంచాంగం

శనివారం, నవంబర్-13

శ్రీ నిజ శ్రీ శాంతిమాన్ విశ్వావసు నామ సంవత్సర కార్తిక కృష్ణ పంచమి తిథి గం॥ 8-07 నిం॥ వరకు తదుపరి షష్ఠి. ఆర్ద్రా మధ్యాహ్నం గం॥ 1-31 నిం॥ వరకు తదుపరి పునర్వసు. వర్జ్యం రాత్రి గం॥ 1-01 నిం॥ నుండి గం॥ 2-33 నిం॥ వరకు.

దినమంతా సాధారణంగా శుభప్రదము.

ఉదయం వ్యాపార, ఆర్థిక సంబంధ విషయములకు. సాహిత్య, సాంస్కృతిక సంబంధ విషయములకు, ఇండు భూములు కొనుగోలుకొనుటకు అనుకూలము

మధ్యాహ్న సమయం సమయములు అధికారులతో సంప్రదించుటకు ప్రయాణములకు, బహిరంగ సభలకు శుభకరంగముగా అనుకూలము

జ్యోతిష రంగములకు సాధారణం. శుభప్రదము. ఆదివారం ధర్మదాతృత్వం ఉండును, నూనె గింజలు పూలు, పేరు గల హెచ్చును.

ఆంధ్రభూమి

శనివారం 13, నవంబర్ 65

రొడీషియా సమస్యలో బ్రిటన్ కపట నాటకం

రొడీషియా శ్వేతజాతుల అహంకారానికి చిహ్నంగా కృషి చేస్తున్న ఇయాన్ స్మిత్ మంత్రివర్గం

రొడీషియా స్వాతంత్ర్యాన్ని ఏకపక్షంగా ప్రకటించేవరికి—

ప్రపంచ రాజ్యాలన్నీ దిగ్భ్రాంతి ప్రకటిస్తున్నాయి!

ఎందుకో అర్థం కాదు.

ఇయాన్ స్మిత్ దుస్సాహసాన్ని ఖండించవచ్చు; శక్తి ఉంటే ప్రతిఘటించవచ్చు. చేతనైతే కోరలు ఊడ బీకి శిక్షించవచ్చు. అంతేగాని ఆశ్చర్యమూ దిగ్భ్రాంతీ దేనికి!

తన దురుద్దేశాన్ని స్మిత్ ఎన్నడూ దాచుకోలేదు. అలా చేస్తానని ఏనాటి నుండో బాహాటంగా చెపుతూన్నాడు. రొడీషియాలోని శ్వేతజాతి వారు మాత్రమే పరిపాలించాలనీ అసలు ప్రజలైన నల్లజాతి నిర్భాగ్యులు అణగి మణగి పడి ఉండాలనీ స్పష్టం చేశాడు. అక్కడున్న రెండు లక్షల చిల్లర తెలివాళ్ళు అదే సంకల్పంలో ఉన్నారు. వాళ్ళ నాయకుడు స్మిత్; ఒకనాడు స్మిత్‌ను అభినందించాలి. ఏది చేస్తానన్నాడో అదే చేశాడు. బ్రిటన్ నూ, ప్రపంచ రాజ్యాలనూ ధిక్కరిస్తానన్నాడు. అన్నట్టుగానే ధిక్కరించాడు. ముందే నివారించలేకపోయిన ప్రపంచ రాజ్యాలు యిప్పుడు ఆగ్రహం ప్రకటించడం దేనికి? చేవ ఉంటే సవాలే ను ఎదుర్కొనాలి.

బ్రిటిష్ ప్రభుత్వం నిజంగా తలచుకుంటే స్మిత్‌ను మూడు నిముషాలలో పదవీచ్యుతుడిని చేసి రొడీషియా "నల్లవాళ్లకు" న్యాయం చేకూర్చేది. రొడీషియా అనేది బిటిష్ స్వాధీనంలో ఉన్న దేశం. సర్వాధికారం బిటన్‌ది.

బ్రిటిష్ గయానాలో చెడీ జగన్ మంత్రివర్గాన్ని తిప్పి పాటులో బర్తరఫ్ చేసి జైలులో పడవేయగల్గిన బిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం, ఏడెన్‌లో తిరుగుబాటు జరిగితే క్షణంలో సైన్యాన్ని పంపి అణచివేసి దమన కాండను అనుసరించడానికి వెనుదీయని ప్రభుత్వం, రొడీషియాలో స్మిత్ మంత్రివర్గాన్ని ఎందుకు తుడిచిపెట్టలేదు? ఎడతెగని చర్చలతోనే ఎందుకు కాలక్షేపం చేసింది?

చెడీ జగన్ "నల్ల"వాడు అంచేత క్రూరంగా అణచివేయవచ్చు. జగన్ భార్య బిటిష్ వనిత అయితే వేంగా నల్లవాళ్ళకు పెళ్ళాడినందుకు శిక్ష అనుభవించాలి. పోతే... ఏడెన్‌కు స్వాతంత్ర్యం కాకుండా "కుట్ర" చేస్తున్నది అరేబియా జాతీయులు: కాబట్టి మధ్య ప్రాచ్యశరబ్బులు. వాళ్ళ చేత వాళ్ళనూ అణచివెయ్యాలి. తప్పదు. శ్వేతజాతి ఆధిక్యాన్ని ధిక్కరిస్తే బుద్ధి చెప్పాలి గదా!

రొడీషియా ప్రభుత్వం అంటే దాని సంగతి వేరు; అది తెలివాళ్ళ ప్రభుత్వమే కాదు, సాక్షాత్తూ బ్రిటిష్ జాతి గానీ, లేదా బ్రిటిష్ సంతతి వాళ్ళ ప్రభుత్వం. వాళ్ళు తాతమ వాళ్ళు; తమ ఆత్మబంధువులు. వాళ్ళు శ్వేత జాతి ఆధిక్యాన్ని నిలబెడుతూ నలుగురిలో సంతోషిస్తూ ఉంటే కొంగ్రొత్త గట్టి చర్యతీసుకోలేకపోతే బ్రిటన్ కే నష్టం కదా! దక్షిణాఫ్రికా ఉత్తర దిశన ఆలాంటిదే మరొక శ్వేత జాతి రాజ్యం నిర్మాణమవుతూంటే తెలివాళ్ళందరికీ లాభమే కదా!

అతే—స్మిత్ చర్యకు బిటిష్ ప్రభుత్వం ఆగ్రహం తెచ్చుకుని మంత్రివర్గాన్ని ఎందుకు బర్తరఫ్ చేసిందనే ప్రశ్న రావచ్చును. ఆఫ్రికా దిగ్భ్రాంతాలు ఎందుకు విధిస్తున్నదని అడగవచ్చును. అందరికీ విల్సన్ మహాశయుడు జడుతున్న కపట నాటకం.

స్మిత్ దక్షిణాఫ్రికా స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాన్ని నాటుడికి పోతున్నాడు. ఆగ్రహం ఎక్కువైతే రొడీషియాపైకి దాడి వెడతాడు స్మిత్ ప్రభుత్వాన్ని కూలదోయవచు; అంతేగాక ప్రపంచాభిప్రాయం స్మిత్‌కు వ్యతిరేకంగా ఉంది. అంచేత స్మిత్‌ను శిక్షించడానికి జామే సాయపడుతుంది. వచ్చే ముందుకు వస్తున్నట్లు నటిస్తే ఆఫ్రికన్ రాజ్యాలు తోడదరపడవు పైగా వాటి సానుభూతి పొందవచ్చు; న్యాయం కోసం రొడీషియా నలవారి పక్షాన బ్రిటన్ నిలబడిందని అనిపించుకోవచ్చు. సమస్యను భద్రతా మండలికి తరలిస్తే అందరి దృష్టి అటు మళ్ళుతుంది.

ఈ లోపుగా రొడీషియా శ్వేతజాతుల వాళ్ళు బలపడి తమ అధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవచ్చు

ఆర్థిక దిగ్బంధాలను విధించిన మాట నిజమే; కాని, వాటివల్ల పెద్ద నష్టం లేదు. అలాంటి స్థితి ఎదుర్కొనడం కోసమే స్మిత్‌కు బ్రిటిష్ ప్రధాని బోలెడంత వ్యవధి నిచ్చాడు. అదీ కాక రొడీషియా దక్షిణాన దక్షిణాఫ్రికా ఉంది తూర్పు పక్కన పోర్చుగీస్ మొజాంబిక్ ఉంది. ఆ రెండు దేశాల ప్రభుత్వాలూ స్మిత్‌కు పూర్తి సహాయం చేస్తాయి. లాంఛనంగా ఆర్థిక దిగ్బంధం ఉన్నప్పటికీ. రొడీషియా ఎగుమతి దిగుమతులన్నీ ఆ రెండు దేశాలద్వారా జరుగుతాయి. దక్షిణాఫ్రికాను పశ్చిమ రాజ్యాలు వెలివేశాయని ఒక భ్రాంతి. కాని కమ్యూనిస్టు చైనా కూడా దక్షిణాఫ్రికాతో వ్యాపారం చేస్తున్నది! అన్ని అంచనాలూ వేసుకున్న తర్వాతనే ప్రపంచ రాజ్యాలను ధిక్కరించడానికి రొడీషియా శ్వేతజాతీయులు సిద్ధపడుతున్నారు

రొడీషియా విస్తీర్ణం లక్షాయాభై వేల చిల్లర చతురపు మైళ్లు అంటే మన మధ్య ప్రదేశ్ రాష్ట్రంకంటే కొంచెం చిన్నది జనాభాలో 40 లక్షల మంది ఆఫ్రికనులు రెండు లక్షల చిల్లర శ్వేతజాతీయులు.

నలభైవచ్చిన రెండు లక్షల చిల్లర తెల్లజాతి సామ్రాజ్యవాదులు రొడీషియా దేశాన్ని తమ స్వంతం చేసుకుని అక్కడి సహజ సంపదలను కొల్లగొడుతూ స్థానిక ప్రజలైన నలభై లక్షల ఆఫ్రికనులను జానపదులుగా మార్చివేసి నిరక్షరకుక్షులుగా పరిపాలిస్తున్నారు. అక్కడ విస్తారంగా బంగారం గనులు, క్రోమ్ లోహ గనులు, యింకా యితర ఖనిజాలు ఉన్నాయి అవన్నీ తెల్లవాళ్ళ హక్కుభుక్తంలోనే ఉన్నాయి.

నలభై లక్షల స్థానిక ప్రజలు రెండు లక్షల మైనారిటీ వర్గానికి ఎదురు తిరిగి పోయారు? అంటే, వాళ్ళ వద్ద ఆయుధాలు లేవు. శిక్షణ లేదు. విద్యలేదు, ప్రభుత్వంలో స్థానం లేదు—పదీలేని నిస్సహాయ స్థితిలో పడిఉన్నారు. ఇరుగుపొరుగునున్నవి శ్వేత నిరక్షకుక్ష రాజ్యాలే కనుక సహాయం లభించే అవకాశాలు కూడా తక్కువ.

తెలివాళ్ళందరూ సాయుధులు. అంతేకాక ఇయాన్ స్మిత్ ప్రభుత్వానికి 75 యుద్ధ విమానాలతో వైమానిక దళం ఉంది; అన్ని రకాలూ కలిసినుమారు 10 వేల సైనికుల సైన్యం ఉంది. జనసాంద్రత లేని దేశంలో 40 లక్షల నిస్సహాయులను అదుపులో పెటడానికి అంతకంటే మిలిటరీ బలం దేనికి?

అతే ఒకటి; స్మిత్ తలపెట్టిన ఘోరాన్ని తక్కిన ఆఫ్రికా స్వతంత్ర రాజ్యాలు సహించవు. సభ్య ప్రపంచం ఊరుకోదు. ఏమ సభ్య త్రివ్రతరమై ఆఫ్రికాలోకలోలాన్ని లేవుతుంది బ్రిటిష్ ప్రభుత్వం గడుసుగా ఆడుతున్న కపటనాటకం స్మిత్‌ను ఎంతోకాలం రక్షించలేదు. మనకు ప్రత్యక్ష సంబంధం లేనప్పటికీ రొడీషియా ప్రజల పక్షాన నైతికంగా నిలబడవలసిన కర్తవ్యం మనపైన ఉంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల శ్వేతజాతి అహంకారం యింకా ఎంతతీవ్రంగా ఉందో తెలుసుకోవడానికి మనకు యిదొక అవకాశం.

ఇండియాతు ప్రపంచ బ్యాంకు సహాయం కొనసాగింపు

పాక్ సంఘర్షణవల్ల భంగం కలగలేదని లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 11 (యు.ఎన్.ఐ)

ఇటీవల పాకిస్తాన్‌తో మనకు సంఘర్షణ జరగడంవల్ల ప్రపంచ బ్యాంకు కానీ అమెరికా విదేశీయులు అభివృద్ధి పనుల సహాయానికి భంగం వాటిల్లలేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి (శ్రీ బి.ఆర్. భగత్) నేడు లోక్‌సభలో చెప్పారు.

గోల్డ్ బాండ్‌లో చందాపు పెట్టాలని ఇంటింటా ప్రచారం

స్వచ్ఛందసేవా సంస్థలకు కామరాజ్ సూచన

మద్రాస్, నవంబర్ 12 (యు.ఎన్.ఐ) ఇంటింటికీ తిరిగి గోల్డ్ బాండ్ల కొనవలసిందని బంగారం వున్నవారికి విజ్ఞప్తి చేయవలసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు (శ్రీ కె. కామరాజ్) స్వచ్ఛంద సేవా సంస్థలకు నేడు సూచించారు.

బంగారు బాండ్లు కొనడానికి ఇష్టపడిన వారి పేర్లను (చిరునామాలతో సహా) సమీపంలోని బంగారం తీసుకొనే బ్యాంకులకు అలియచేయాలని ఆయన కాలంటర్లకు సలహా యిచ్చారు.

ఈ సమాచారాన్ని అధికారులు బంగారం యివ్వ తలచుకొన్న వ్యక్తులను కలుసుకొంటూ రాస్తారు.

(శ్రీ) కామరాజ్ ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగివచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పై పద్ధతిని అనుసరించినట్లే బంగారు బాండ్ల పథకం మంచిపలితాన్ని యివ్వగలదన్నారు

(శ్రీ) కామరాజ్ ఈ నెల 15 వ తేదీ వరకు ఇక్కడనుండి 16 వ తేదీనుండి 30 వ తేదీ వరకు కేరళలో పర్యటిస్తానని తెలియజేస్తున్నది.

రాజకీయ పర్యావలోకనం

తూర్పు పాకిస్తాన్‌లో ప్రజల తీవ్ర అసంతృప్తి

భారత పాకిస్తాన్ దేశాలమధ్య పోరాటం జరిగిన యుద్ధరంగానికు వెయ్యి మైళ్ళ దూరంలో ఉన్నప్పటికీ పాక్ ప్రాయకులు తూర్పు పాకిస్తాన్‌ను ఈ యుద్ధంలో అన్యాయంగా ముడిపెటారు. ఇందుకు ప్రజల ఆమోదం లభించలేదు. తూర్పు పాకిస్తాన్ ప్రజలు బలవంతం మీద ఈ యుద్ధంలో పాల్గొనవలసివచ్చింది. ఎక్కడ ఏమి అపదముంచుకొనవస్తుందో అని పశ్చిమ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెటుకొని బ్రతుకుతున్నారు. తెలుగు విధిస్తానని అమ్మలు అవు దస్తానని భయపెట్టి ఒక్కొక్కరి దగ్గరనుండి రు. 800 మంచి రూ 10 000 లదాకా యుద్ధ నిధికి విరాళం సమాలు చెప్తున్నారు. పశ్చిమత్వ కొలాగాంలోని ధనమంతా పై వ్యాపారికి వెచ్చించడం కేవ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు నిధులు లభించడం లేదు. నిత్యావసరాలే గడవక ప్రజలు బాబా ఇబ్బందులు పడుతున్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో గత ఎనిమిది నెలలలో ప్రభుత్వ విభాగాలను వ్యక్తి లేకుండా చేసి విద్యార్థులతో సహా రెండు వేలమంది పౌరులను జైళ్లలో బంధించారు తూర్పుపాకిస్తాన్ అంతటా ఇంకా అశాంతి దిని బంధించడం జరుగుతున్నదని వార్తలు వస్తున్నాయి పరిహద్దుసమస్య పట్టుబాలలోనూ గ్రామాలలోనూ ప్రజల ఇండ్లనూ అస్థులనూ ఎటువంటి పరిహారం చెల్లించకుండానే పైనికులు ఆక్రమించుకోవడం జరిగిందని ప్రజలు ఆ ప్రాంతంనుంచి నిర్బాధ్యంగా తరిమివేశారని తెలుస్తున్నది

పాక్ నియంతలు తూర్పు పాకిస్తాన్ ప్రజలను అణచివెయ్యడానికి ప్రయత్నించడం మూలంగా ప్రజలలో ప్రభుత్వంపట్ల తీవ్ర అసంతృప్తి ప్రబలింది. ప్రజలు అక్కడక్కడ ప్రభుత్వంమీద తిరగబడినట్లుకూడా వార్తలు వచ్చాయి ముఖ్యప్రాంతాలలో పాక్ సైన్యాలు ఆక్రమించి పరిపాలిస్తున్నాయి. రాజధాని ఢాకా జిల్లాలోనూ ఇతర జిల్లాలలోనూ ప్రజలు తీవ్రంగా అందోళనపడుతున్నట్లు సమాచారం అందింది. ఈ ప్రాంతంలో అత్యంత ప్రముఖులైన రాజకీయ నాయకులూ సంఘ సేవకులూ, అనేకమందిని పాక్ ప్రభుత్వం జైళ్ళలోనిర్బంధించింది.

ప్రజాస్వామిక పాక్షికులు కూడాలని, తూర్పు పాకిస్తాన్ మన పశ్చిమ పాకిస్తాన్‌తో సమానంగా చూడాలని అక్కడి ప్రజలు చిరకాలంగా ఆందోళన కొనసాగిస్తున్నారు. తమ దేశాభివృద్ధి కార్యక్రమాలలో తూర్పు పాకిస్తాన్ ప్రజలకు సరియైన భాగస్వామ్యం కలగడం లేదు. ఈ సత్యం ఆగస్టులో తూర్పు పాక్ సభ్యులు రాజీనామాలు ఇవ్వడంలోనూ అర్థశాస్త్రాభివృద్ధి కార్యక్రమాల విషయంలోనూ వివక్షత చూపడం జరుగుతున్నదని పరిస్థితులు ఇదే విధంగా ఉంటే తూర్పు పాక్ ప్రజలు తిరుగుబాటు చెయ్యడం తథ్యమనీ గట్టిగా హెచ్చరించారు. మరో పక్కడు తూర్పు పాకిస్తాన్‌కు పరిధిమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవని పాక్ నియంతలకు కేవలం గులాముగా తయారయ్యారనీ, తూర్పు పాకిస్తాన్ ప్రజల ఆదరాభిమానాలు ప్రభుత్వానికి లభించడంలేదనీ తీవ్రంగా విమర్శించారు

భారతదేశ విభజన అనంతరం ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్‌లో కలిపివెయ్యడంజరిగింది కాని జాతి సంస్కృతి భాష మొదలైన విషయాలలో పశ్చిమ పాకిస్తాన్ ప్రజలకూ ఇక్కడి ప్రజలకూ ఎటువంటి సంబంధంలేదు పాక్ ప్రభుత్వం కేవలం ప్యాద్దాన్ని దృష్టిలో పెటుకొని మత విద్వేషాలను రెచ్చగొట్టాలని భారత దేశాన్ని అణచివెయ్యడానికి ఉద్యమం ప్రారంభించాలనీ ఎన్నో ప్రయత్నాలు సాగించినా ఫలితం లేకపోయింది పాక్ నియంతలకు అనుకూలంగా ఉన్న వర్గం అధికారంలోకి వాళేదన్న భయంతోనే దాదాపు 84 స్థానాలు ఖాళీగా ఉన్నప్పటికీ 1968 లో తూర్పు పాకిస్తాన్‌లో రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరపలేదు. ఆ తర్వాత 1954 లో ఎన్నికలు జరిగాయి. వారి అధికారంలో ఉన్నకాలంలో మొత్తం 8 సభలూ లోనూ సగటు స్థానాలు మాత్రమే వచ్చాయి. కేవలం ఇందువల్లనే దరిమిలా రాష్ట్రశాసనసభను రద్దుచెయ్యడం జరిగింది. ఆ పరిణామంనుంచి పాకిస్తాన్ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఇక్కడ పైకి పరిపాలన కొనసాగింది.

అర్థశాస్త్రాభివృద్ధికి సంబంధించి తూర్పుపాకిస్తాన్‌కు అన్యాయం జరిగింది. తూర్పు పాకిస్తాన్ ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో పశ్చిమ నిధులలో మూడింట రెండు వంతులు పశ్చిమ పాకిస్తాన్‌కే కేటాయించడం జరిగింది. విదేశీసహాయం మించిన మొత్తం పశ్చిమ పాకిస్తాన్‌కే దక్కింది ఆఖరికి పైకంలో కూడా తూర్పు పాకిస్తాన్‌కు మొదటి పాలిభాగం లేకుండా చేశారు. జాతీయ, పారిశ్రామిక రంగాలలో కూడా పశ్చిమ పాకిస్తాన్‌కే పైచెయ్యి ఇందువల్ల పశ్చిమలో అసంతృప్తి నెలకొంది

ప్రజల దృష్టి మళ్లించడానికి పాక్ ప్రభుత్వం ఈ పర్యటనలో మత కలహాలను రెచ్చగొట్టింది. ప్రజలను అణచివెయ్యడానికి ప్రయత్నించింది. తూర్పు పాకిస్తాన్‌లో గోళాలు పిలులలో పరిపాలన కార్యక్రమాలు సమ్మెకిపై పోలీసులు నిరాయుధులపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపిన ఫలితంగా 400 మంది దుర్మరణం పాలయ్యారు. ఇంకా అనేక వందల మంది కార్మికులు గాయపడ్డారు. ఢాకాలోనూ కార్మికులు కాల్పులు జరిపి అమ్మలను దొంగిలించారు. మరో పక్కడు కార్మికులను కారాగారంలో పెట్టి మెరుగు కత్తులతో హత్యచేయడం జరిగింది. ఈ వార్తా కాండమంతా తూర్పు పాకిస్తాన్ ప్రజలు భయభ్రాంతులయ్యారు.

ప్రజల ప్రాణం తీస్తూనూ ప్రజల ఉద్యమాలను అణచివెయ్యడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అధికారులలో కాలకీయ జాయకులనూ సమాజసేవకులనూ బంధించి జైళ్ళకు పంపిస్తున్నది ప్రతిభా పాటవాలు కలిగిన ఉద్యోగులను పదవీచ్యుతులను చేసి వారి స్థానాలలో తమ అనుచరులను నియమించడం జరుగుతున్నది. ఇదంతా ప్రజల ఆగ్రహానికి గురియై కారణం కార్మికులను ఉద్యోగులను పాక్ ప్రభుత్వం అణచివేయడానికి పూనుకుంటే ఆ పరిణామం ఎలా ఉంటుందో ఊహించడానికి వీలుగా ఉంటుంది.

భారత, పాకిస్తాన్ దేశాలమధ్య సంఘర్షణ జరిగిన ప్రారంభ మైనప్పటినుంచీ తూర్పు పాకిస్తాన్ ప్రజల పరిస్థితి మరీ దిగజారిపోయింది దురువు కారణంగా తూర్పు పాక్ ప్రజల పరిస్థితి పరిహసించవలసి వస్తున్నది. దీనికితోడు పాక్ నియంతల ప్రతీకారం. తూర్పుపాకిస్తాన్ ప్రజలను పూర్తిగా అణచి వెయ్యడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఎంత ప్రయత్నిస్తున్నా ప్రజాఉద్యమాలు ఉధృతంగా జరపడుతున్నాయి. ప్రజా స్వామిక హక్కులకోసం పోరాటం జరిపేందుకు తూర్పుపాకిస్తాన్ ప్రజలు సమాయత్తం అవుతున్నారు. ఇక్కడిప్రజలు ఇకముందు పశ్చిమపాకిస్తాన్ అధికారులు కానీ ప్రజలు వ్యవహరించరు. అర్థశాస్త్రాభివృద్ధి అయితేకేమి, రాజకీయపాక్షికుల పోరాటమయితేకేమి తూర్పుపాకిస్తాన్ ప్రజలు పోరాటం జరపడానికి కృతనిశ్చయులయ్యారు

పరంగల్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్, నవంబర్ 12

వరంగల్ జిల్లాలో అభిఖరీఫ్ కాపీ పంటలు పూర్తిగా దెబ్బతిన్నందువల్ల జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించాలని జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రత్నారెడ్డి నిన్న ఒక విలేకరి ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

వరంగల్ జిల్లా ఆహారధాన్యాల విషయంలో స్వయంపమృద్ధిగా ఉండగల దని ఇంతకుపూర్వం కలెక్టర్ చెసిన ప్రకటన కేవలం వత్తిడూరంగా ఉన్నదని ఆయన అన్నారు. అపీ పంటకు నీరు సరఫరా చేసేటంటలు చిన్నతరహా నీటి పనులు పూర్తిగా ఎండిపోయాయని కాని కాపీపంటలు కాసుపడే అవకాశం కూడాలేదని ప్రకటనలో పేర్కొన్నారు.

ములుగు పసరపంటి, మహబూబాబాద్ ప్రాంతాలలోని గిరిజనులు తమ పంటలకు కేవలం వర్షాలపైనే ఆధారపడుతున్నారని. వర్షాభావంతో పంటలు పూర్తిగా దెబ్బతినడంతో వారి పరిస్థితి కాలా సమాదకరంగా ఉన్నదని (శ్రీ) రత్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల వరంగల్ జిల్లాలో పర్యటించిన కెనిమ్యాక్షోర్డు పత్రికలు (శ్రీ) కె. పి. ఎల్ శ్రీనివాసు కొంతమందితో సమితి అధ్యక్షులు కలుసుకొని తమ ఉత్తరాలలోని పరిస్థితి గూర్చి వివరించారు. కౌలుదారులకు పంటనే తిరపించాలని వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాలని (శ్రీ) రత్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

అత్యవసరస్థితిలో రైల్వేల నిర్వహణకు సైనికుల వినియోగం

బిలుకు లోక్‌సభ వీమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 12 (పిటిఐ)

అత్యవసర పరిస్థితిలో రైల్వేల నిర్వహణ నిమిత్తం సైనికులను వినియోగించుకోవడానికి అవకాశం కల్పించే బిల్లును లోక్‌సభలో నేడు ఆమోదించింది

రక్షణశాఖ డిప్యూటీ మంత్రి (శ్రీ) డి.ఎస్. కాలా బిల్లును ప్రతిపాదిస్తూ రైల్వేలను ఒక రైల్వే విభాగాన్ని పాయుధ దళాలు స్వీకరించే పక్షంలో రైల్వే ఉద్యోగులు తొలగింపు జరుగదని తెలియజేశారు.

రొడీషియాతో ఇండియా తెగతెంపులు

(1 వ పేజీ తరువాయి)

పళ్ళలడగవచ్చునని అన్నారు.

రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వంపై ఆర్థిక; సైనిక; పాయుధ తర్యలు గైకొనే విషయం ఆలోచించడానికి ఆఫ్రికాదేశాల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఇండియా కృషిచేస్తుందా అని ప్రశ్నించారు.

ప్రభుత్వం మిత్రదేశాలతో సంప్రదిస్తున్నదని ఆయన అన్నారు. ఆఫ్రికా దేశాలు సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఇండియా కృషిచేస్తుందా అని ప్రశ్నించారు.

ప్రభుత్వం మిత్రదేశాలతో సంప్రదిస్తున్నదని ఆయన అన్నారు. ఆఫ్రికా దేశాలు గైకొనే చర్యను ప్రభుత్వం పూర్తిగా సమర్థిస్తుందనడంలో అన్నారు.

సైనిక సహాయం కావాలని ఆఫ్రికా సమైక్యతా సంస్థ కోరితే పంపేస్తారని శ్రీ సాధ్ పాయ్ ప్రశ్నించారు.

సమాధానమిస్తూ స్వరణ్ సింగ్ విదేశాంగ సమితి ఆమోదించిన తీర్మానాన్ని పేర్కొన్నారు బలప్రయోగంతో సహా సమస్త చర్యలు గైకొనాలని సమితి తీర్మానం ప్రకటన కోరినదని ఆఫ్రికా సమైక్యతా సంస్థ చేసిన చర్య గైకొన్నా ఇండియా సమ్మతిస్తుందనడం సరి అన్నారు.

అర్థిక ఆంక్షలగురించిన వివరాలను తెల్పాలని హేమ్‌బరువా ప్రశ్నించారు

దక్షిణాసియా సహకారంగురించి ప్రకటన చేస్తూ ప్రభుత్వాన్ని గుర్తించే ఆలోచనేమైనా ప్రభుత్వానికి ఉన్నదా అని (శ్రీ) హెచ్. సి. కామత్ ప్రశ్నించారు.

రొడీషియాలో భారతీయుల ప్రయోజనాల పరిరక్షణకు మేము చర్యలు గైకొన్నారని (శ్రీ) పి. పి. బరువా ప్రశ్నించారు.

ఈ దేశంలో భారతీయులు స్వాతంత్ర్యపోరాటాన్ని సమర్థించారని బరువా కాకాశాలికంగా ఇన్నందుకు గురికావలసి వాటమ్మని ఆయన అన్నారు.

ఇండియాలోని పాక్ ఆస్తులు నిర్వహణ అధికారి పరం

లోక్‌సభలో మనూభాయ్ షా వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 12 యుఎన్ఐ

పాకిస్తాన్ జాతీయులకు చెందిన లేక వారి ఆధీనంలోఉన్న లేక భారతరక్షణ నిర్వహించబడుతున్న భారతదేశంలోని స్థిరచరాస్తులను శత్రు ఆస్తుల నిర్వహణాధికారి పరంచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసినది.

భారతదేశంలోని పాకిస్తాన్ స్థిరాస్తులలో పరిణామవాణుకూడా ఉన్నాయి చరాస్తులలో బాలుగుపడలు, పేర్లు పెయ్యూటిటీలు బాకీసిన రెండు బస్సులు బాలుగు కార్లు మూడు క్యాంటీనులతో పాటు 15 బాణిజ్యసంస్థలు 8 రైలు ఇంజన్లు మూడు రైలుపెట్టెలుఉన్నాయి

ఈ ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు గైకొంటున్నామని కాకా జ్ఞ్యా కా మంత్రి (శ్రీ) మనూభాయ్ షా చేసు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాష్ట్రభాషాప్రవీణ్ విద్యార్థులకు 28న మౌఖిక పరీక్షలు

మద్రాస్, నవంబర్ 12

రాష్ట్రభాషా ప్రవీణ్ ప్రథమద్వితీయ భాగాల పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఈ నెల 28న ఉస్మానియా లో మౌఖిక పరీక్షలను ఏర్పాటుచేసి పట్టు దక్షిణభారత హిందీ ప్రచారసభ మద్రాస్ పరీక్షల విభాగం కార్యదర్శి ప్రకటిస్తున్నారు మౌఖిక పరీక్షలు జరిగే కేంద్రాల వివరాలు:—

విజయనగరం, కాకినాడ, మద్రాస్ నగరం మదురై కాలికట్, బెంగుళూరు రాజమండ్రి చిత్తూరు, కోయంబతూర్ టిరుచెంగోడు కడపూర్ మైసూరు విజయవాడ హైదరాబాద్ తిరుచిరాపల్లి ఎర్నాకులం కాకినాడ మంగుళూరు మౌఖిక పరీక్షలకు హాజరుకాగోరు అభ్యర్థులు పూర్తిచేసిన నిర్ణీత దరఖాస్తు పత్రాన్ని అవసరమైన రుసుముతో ఈ నెల 18వ తేదీలోగా అందేటట్లు పంపాలని గడువుమీరిన తర్వాత వచ్చే దరఖాస్తులను స్వీకరించడంవుండదని హిందీ ప్రచారసభ పరీక్షల కార్యదర్శి ప్రకటనలో పేర్కొన్నారు.

జనవాణి

అవినీతి నిర్మూలనకు కొన్ని సూచనలు

అయ్యా!

దేశంలో జరుగుతున్న అవినీతి నిర్మూలనా కార్యక్రమం సంతృప్తికరంగా లేదని పత్రికలు వారాలుగా ప్రతి పత్రికా ప్రకటనలు ప్రముఖులైన శ్రీ సంజీవరెడ్డి గారు ఇటీవల రాష్ట్రపతి పత్రికలకు ప్రకటనలు మిస్తూ ఒప్పుకొన్నారు.

ఈ అబ్బు కార్యక్రమం ఆఫీసులలో మాత్రమే వ్యాపించియుండలేదు. మన సంఘములో ప్రజాప్రతినిధులు బడే వారిలో వర్తకులలో ప్రజలలో కడకు వివాహాది శుభకార్యములలో కూడ ప్రదర్శనం రూపేణ అవినీతి వ్యాపించియున్నదనే విషయాలు అందరూ అంగీకరించవలసినదే కదా!

ప్రజా ప్రతినిధులు అనేకులు ఎన్నికలకుగాను చేసిన ఖర్చులు మించి మిత్రులు కలుసుకున్నారు. ఇటువంటి పనులు ఎన్నికల ఖర్చు ఎన్నికల ఖర్చు అని ఎన్నికల ఖర్చు అని ఎన్నికల ఖర్చు అని

మంచినీటి సరఫరా పథకాలకు ప్రాధాన్యం

కేంద్ర ఆరోగ్యశాఖ సలహా సంఘం సూచన

న్యూఢిల్లీ నవంబర్ 11 (పి టి ఐ)

మంచినీటి సరఫరా విషయమై ముఖ్యంగా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరమని కేంద్రకుడ ఆరోగ్య శాఖకు సలహా సంఘం ఇష్టాగోష్ఠి సమావేశాలతో సభ్యులు అభిప్రాయ పడ్డారు.

ఈ విషయంలో ఆరోగ్యశాఖదిమాండ్లలో విశదమైన కోతలు జరిగినందువల్ల పార్లమెంటులో ఈ సమస్యపై ప్రత్యేక చర్చ జరపడం అవసరమని వారు సూచించారు.

ప్రజల జనీపాపరాలమేరకు ఆరోగ్యకరమైన మంచినీరు లభింపజేయడానికి పరిశోధనా సంఘం కూడా ఈ విషయంలో శ్రద్ధగా పనిచేయాలని ఈ సభ్యులు అభిప్రాయపడ్డారు. పరిస్థితి ప్రణాళికలో కేటాయించిన నిధులుకాక ఇతర నిధులను కూడా ఇందుకోసమై వినియోగించాలని ఈ సభ్యులు కోరారు.

మంచినీటి సరఫరాలో జనీపపరాలు తీర్చడానికై ఒక్క గ్రామీణ ప్రాంతాలలోనే దాదాపు 78వ కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి ఉంటుందని ఆరోగ్యశాఖ మంత్రి డా. కె. ఎల్. శ్రీమాలి చెప్పారు.

శిక్షణ హెచ్చించాలనే సూచనకు కేంద్ర మంత్రి సమర్థన

న్యూఢిల్లీ నవంబర్ 11 (పి టి ఐ)

ఆహారధాన్యాల ఉత్పత్తి ధరలూ కూలా పెరగడంవల్ల భూమి శిక్షణ హెచ్చించాలని రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ సూచించడం సమర్థనీయమేనని ప్లానింగ్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో అన్నారు.

ప్లానింగ్ కమిషన్ ఆ విధంగా సూచించడానికి పలువురు సభ్యులు చేసిన దుర్మార్గులకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రకటన

మేసర్లు చిపర లిమిటెడ్ అనికాని పబ్లిక్ లిమిటెడ్ లిమిటెడ్ అనికాని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు పత్రుల కాగ్ తలను [illegible] తెలిపిన పేర్లతో [illegible] రిజిస్టరు చేసుకొనడానికి పై సభ్యులకు సంజూరు చేయవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తరఫాస్తులు పంపడమైనది 1962 ఆంధ్రప్రదేశ్ కాన్ సిడిరేషన్ కంపెనీల చట్టం క్రిందను 1956 కంపెనీ చట్టంలోని సెక్షన్ 25 క్రిందను ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది

1. దేశాల ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, గుట్టపల్లి పోస్టు కాయల్లోటి తాలూకా, కడపజిల్లా
2. సి రసులయ్య ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, చెన్నముక్కపల్లి, కాయల్లోటి తాలూకా కడపజిల్లా
3. ముమ్మడిగుంటపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ముమ్మడిగుంటపల్లి, జిటిమిట్టపోస్టు కడపజిల్లా
4. వి. కొత్తపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, కొత్తపల్లి, ఒంటిమిట్టపోస్టు, కడపజిల్లా
5. మాతేపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, కుంపినీపురం పోస్టు, రాజంపేట తాలూకా కడపజిల్లా
6. ది రేపు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, ఎల్లంపేట పోస్టు, కడపజిల్లా
7. తకేపాటి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, కుంపినీపురం పోస్టు కడపజిల్లా

కుంపినీయెక్క ప్రధానలక్ష్యాలు—ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ సర్వోదయ సిద్ధాంతములతో పెల కొల్పుట.

ఈ సంస్థల నియమావళి పై పత్రికలిపిన చిరునామాలలో చూచుకోవచ్చును. వ్యక్తిగత యిచ్చా, వస్తు సంస్థ, లేక శాస్త్రీకరణకలయిన ఈ విధంగా దరఖాస్తులు పంపుటకే విషయంలోపల్లె వారి అభిప్రాయాలు ఈ బాటిని యీ ప్రకటన వెలువడిన తేదినుంచి 30రోజుల లోగా ప్రాతమూలకముగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరక్టరుగారికి మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కాన్ సిడేటింగ్ కంపెనీస్, హైదరాబాదు చిరునామాలకు తెలియజేయాలి.

దరఖాస్తుదారులు:

1. యం. సుబ్బారెడ్డి
2. కాల్వ రెడ్డన్న
3. అనె కొండయ్య
4. కొత్తపల్లి వెంకటయ్య
5. కోపేటి బాలయ్య
6. పి. శ్రీరాములు
7. ఎ. నరసారెడ్డి

తేది: 11 నవంబరు 1965

(BAP)

సహకార బియ్యం మిల్లుల ఏర్పాటును వాయిదా వేయాలట

ప్రభుత్వానికి పై వేటు యజమానుల విజ్ఞప్తి

హైదరాబాద్ నవంబర్ 11 (ఎ ఎన్ ఎస్)

ఆంధ్రప్రదేశ్ బియ్యం మిల్లుల యజమానుల సంఘం ప్రతినిధివర్గం శ్రీ రోశయ్య నాయకత్వాన రాష్ట్ర సహకార మంత్రి శ్రీ తోట రామస్వామిని ఈరోజు కలుసుకొన్నది. ఈ ప్రతినిధి వర్గం మంత్రికి ఒక మెమొరాండం సమర్పిస్తూ సహకార రంగంలో కొత్త బియ్యం మిల్లుల నిర్మాణం వాయిదా వేయవలసిందనీ మిల్లు యజమానులు ప్రభుత్వ సంబంధంగా పనిచేయాలనే ప్రతిపాదన ఈ రంగంలోని నిపుణుల పరిశీలనకు పంపాలని విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో ప్రస్తుతం 6100 బియ్యం మిల్లులున్నాయి దాదాపు 800 కోట్ల రూపాయల పెట్టుబడి ఈ పరిశ్రమలో ఉన్నది. రాష్ట్రంలో సుమారు 45 లక్షల టన్నుల వడ్లకంటే ఎక్కువే ఈ మిల్లులలో ఆడించవచ్చు. కావలసినన్ని వడ్లు లభ్యం కావడంవల్ల చాలా మిల్లులు సంవత్సరంలో ఆరు మాసాలు పనిలేకుండా ఉంటున్నాయని ఈ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ పరిస్థితిలో సహకార రంగంలో కొత్త బియ్యం మిల్లుల నిర్మాణంవల్ల ప్రస్తుత మిల్లులపై పెట్టిన పెట్టుబడి వృథాయై వీటిపై ఆధారపడిన కార్మిక జీవనోపాధి లేకుండా పోతుందనికూడా ఈ ప్రతినిధివర్గం పేర్కొన్నది.

ఈ మిల్లులు సంతృప్తికరంగా పని చేయడం లేదని భావిస్తే యజమానులకు వ్యాయామైన హెచ్చరిక చెలించి ప్రభుత్వం కాటి నిస్వాధీనం చేసుకోవచ్చు లేదా ప్రభుత్వం తరఫున పనిచేయడానికి ఒప్పందం కుదుర్చుకొమ్మని యజమానులను ఆదేశించవచ్చు ఇందుకు యజమానులు సిద్ధంగాఉన్నారు అని కూడా ఈ మెమొరాండంలో విన్నవించారు

వచ్చే సంవత్సరం సహకారరంగంలో మరికొన్ని బియ్యం మిల్లులను నెలకొల్పడం ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించిన మీదటనే జరుగుతుంది కాని ఈ సంవత్సరం ప్రారంభించే 112 బియ్యం మిల్లుల విషయంలో మట్టుకు కాదేమీ చేయలేనని సహకారమంత్రి అన్నారని శ్రీ రోశయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు

31 లక్షల విలువగల ధాన్యం అక్రమ నిల్వల జప్తు

ప్రత్యేక పోలీస్ విభాగం కార్యక్రమ సమీక్షలో వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

రాష్ట్ర పోలీస్ శాఖకు చెందిన ప్రత్యేక సహాయదళం ఏర్పడినప్పటి నుంచి సుమారు 30.66 లక్షల విలువైన ఆహారధాన్యాలను స్వాధీనం చేసుకొన్నదని సూపరింటెండెంట్ శ్రీ పి. వి. రంగయ్యనాయుడు తెలియజేశారు.

కంట్రోలు ఆహార నిలువలను దాచి వేయడాన్ని నిరోధించడానికి సంబంధించిన ఉత్తర్వులనుండి గతఏడువరిలో ఈదళాన్ని ఏర్పాటు చేశారు

ఇంతవరకు 629 కేసులు రిజిస్టరయినాయి. 784 మంది వ్యక్తులపై నేరారోపణ జరిగింది. రాష్ట్రం మొత్తంమీద 410 ప్రొహిబిషన్ కేసులు జరుగగా, 801 కేసులలో శిక్షలు విధించడం జరిగింది

ఈదళం 26 650 క్వింటాళ్ల బియ్యం 58 246 క్వింటాళ్ళవడ్లు, 841 క్వింటాళ్ల ఇతర ఆహారధాన్యాలు స్వాధీనం చేసుకొన్నది

మహబూబ్‌నగర్ జిల్లాలో దొంగ రవాణాలు నల్గొండ జిల్లాలో ధాన్యం నిల్వలు దాచివేయడం. ఇంటవగరాలలో బ్లాకు మార్కెట్ విశేషంగా జరిగాయి.

కృష్ణాజిల్లాలో ఒకానొక ప్రత్యేక స్థలంలోనే 8 80 లక్షల విలువైన ఆహారధాన్యాలను ఈ దళం స్వాధీనం చేసుకొన్నది. ఇంతవరకు జరిగిన దాడులలోకల్లా ఇదే పెద్దది.

నాగార్జునసాగర్ డామ్‌కు పట్టర్లు నిర్మిస్తే పదిలక్షల ఎకరాలలో రెండో పంటకునీరు

కేంద్రానికి సూచించినట్టు శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్ నవంబర్ 11 (పి టి ఐ)

కృష్ణాడెల్టాలో రెండవపంట పండించడానికి నాగార్జునసాగర్ నుండి నీరులభించిన పక్షంలో వచ్చేసంవత్సరం అదనంగా 10లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగలదని రాష్ట్ర ఆరోగ్యశాఖ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్ సుబ్బారెడ్డి నేడిక్కడ పత్రికా ప్రతినిధులసమావేశంలో చెప్పారు.

నాగార్జునసాగర్ డామ్‌కు పట్టర్లను పశ్చాత్తలంలో ఏర్పాటు చేసి యేడల 10 లక్షల ఎకరాలలో రెండవపంటకు కావలసిన నీటిని డామ్‌లో నిల్వచేయవచ్చునని ఆయన అన్నారు

పట్టర్లు ఏర్పాటుచేయడానికి రెండు సార్లు కోటిరూపాయలు వ్యయంకాగలదనీ దీనికి విదేశమారకద్రవ్యం అవసరం లేదని మంత్రి చెప్పారు

కాము ఈ విషయాన్ని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో చెప్పామనీ ఈ అంశాన్ని పరిశీలించడానికి ఆయన అంగీకరించారని శ్రీ సుబ్బారెడ్డి తెలియచేసారు.

కర్నూలులో నూతన స్కూలు భవనాలకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

కర్నూలు, నవంబరు 11

జిల్లా కలెక్టరు శ్రీ జి. రవీంద్రవాధ్ బాయర్ పురపాలక సంఘానికి చెందిన రెండు ప్రాథమిక పాఠశాలల నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో కాలువపట్టణం అభివృద్ధి కోసం ముఖ్యంగా పారిశుధ్యాన్ని అభివృద్ధి పరచేందుకు కలిసి కట్టుగా పని చేస్తూ తగు శ్రద్ధచూపవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో పశ్చాత్తైన ప్రత్యేక నమావేశానికి అధ్యక్షత వహించిన పురపాలక సంఘ మాజీ చైర్మన్ శ్రీ పాలాదిరామయ్య ప్రాథమిక పాఠశాలల భవనాలపట్ల పురపాలక సంఘం తగు శ్రద్ధ చూపెడుతుండడం చాలాముదావహమనిఅన్నారు

(శ్రీ వాగేంద్రవాధ్ తన నివేదికలో సిమెంటు కొరతవల్ల 38 లోడ్లకు సిమెంటు కాంక్రీటు వేయడం జరిగిపోయిందనీ ఇంకా 8 భవనాలు ప్రాథమిక పాఠశాలలకుగాను నిర్మించే ఆలోచన ఉన్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న 65 ప్రాథమిక పాఠశాలల్లో పదింటికి మాత్రమే స్వంత భవనాలున్నాయని మిగతా అన్ని పాఠశాలలు అద్దె ఇండ్లలోనే ఉన్నాయని అంటూ, వాటి యజమానులు ఎక్కువ అద్దెలు కావాలంటే మేము తమ ఇష్టంగా పెట్టుకుంటున్నారే కాని భవనం పరిస్థితులు బాటి మరమ్మతులపై శ్రద్ధచూపడం లేదని అన్నారు ఈ సంవత్సరం ప్రాథమిక పాఠశాలలకు రు88 000 వెచ్చించి పర్నీచరు వస్తే చేయడం జరిగిందని ఆయన అన్నారు.

నగరంలో ఈ నెల 10 వతేదీ [illegible] ప్రారంభోత్సవం జరిగినప్పటి చిత్రం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రంజిత్ సింగ్ మూట్టి కాంచి మేనేజర్ శ్రీ జె మర్ పూడియా శ్రీమతి మెహిందీనవాజ్ జంగ్ శ్రీమతి రాధమ్మ బ్రహ్మానంద రెడ్డి నవాబ్ మెహిందీనవాజ్ జంగ్ చిత్రంలో ఉన్నారు

కంట్రాక్టు కూలీ పద్ధతి రద్దుకు కేంద్రం యోచన

లోక్‌సభలో కార్మిక ఉపమంత్రి శ్రీ మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ నవంబర్ 11 యు ఎన్. ఐ

బొగ్గుగనులలో కంట్రాక్టు పద్ధతిని రద్దు చేయడానికి లేదా ప్రవేశపెట్టడం చేయడానికి ఒక శాసనం రచయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. కె మాలవీయ నేడు లోక్‌సభలో పారిశ్రామిక వివాదాల (సవరణ) బిల్లు 1965 పై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ అన్నారు

రాజ్యసభలో ఆమోదం పొందిన ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించింది

ప్రస్తుతం ధన్‌బాద్ బొగ్గుగనులలో ఉన్న కేంద్ర పారిశ్రామిక న్యాయస్థానాలకు తోడు కలకత్తా, జబల్పూరు ఆలో మరో రెండింటి నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ మాలవీయ వెల్లడించారు.

చర్చలో పశ్చాత్తలుచేసిన అనేక సూచనలపై వ్యాఖ్యానిస్తూ ప్రభుత్వ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులలో కార్మిక సమాఖ్య నిర్ణయాలు కోరడం జరిగిందని ఆయన అన్నారు.

అభివృద్ధిపొందుతున్న ఆర్థిక వ్యవస్థగల మన దేశంలో పరిశ్రమలలో సైతం సమగ్రమైన బిల్లు తేవడం సాధ్యం కాదని ఆయన అన్నారు

ప్రతి సమావేశంలోనూ మనం సవరణలు చేసుకోవచ్చునని ఆయన చెప్పారు అనుభవాన్ని ఉద్యోగులు వారి ఉద్యోగులకు కూడా ఈ పారిశ్రామిక వివాదాల చట్టం ఇప్పుడు వర్తిస్తుందని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్మికుల స్థితిగతులను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవలసిందని రాష్ట్రాలకు కేంద్రం ప్రాపించిందని కూడా ఆయన ఈ సందర్భంలో చెప్పారు;

కనీస వేతనాల చట్టంలోగల అవకాశాల మేరకు వ్యవసాయ కార్మికుల ఇబ్బందులను నివారించడానికి కృషి చేస్తున్నామని కూడా శ్రీ మాలవీయ అన్నారు.

పదిలక్షలమంది ప్రజలకు రైఫిల్ శిక్షణ

(ఆంధ్రభూమి విలేఖరి)

కర్నూలు నవంబరు 11

పాకిస్తాన్, చైనా పాకిస్తాన్ రెండు కలసిచేస్తున్న దెబ్బలకు పంపుల దృష్ట్యా భారత దేశం లాంటి పెద్దదేశానికి కనీసం ఒక కోటి పైన్యమైనా ఉండటం ఎంతైనా అవసరం అని తాను భావిస్తున్నట్లు అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతీయ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ వి. శ్రీనివాసన్ పోలీసు పెరేడు మైదానంలో సివిల్ రైఫిల్ శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రమాణ పత్రాలు ఇచ్చేందుకు ఏర్పాటు అయిన ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. అంతపైన్యం ప్రస్తుతం మన దేశంలో లేదు గనుక ఉన్నపైన్యానికి మద్దతుగా ఉండగలందులకు ప్రజలు ఆధునికి అయుధాలను ఉపయోగించడం తెలుసుకొని ఉండడం చాలా అవసరమని అన్నారాయన ప్రజలు అలా తయారైతే అత్యవసర పరిస్థితిని అధిగమించడం సులభసాధ్యమని గూడా అన్నారాయన 1962 లో దేశం మొత్తం మీద పదిలక్షల మందికి ఇలా రైఫిల్ శిక్షణ ఇవ్వాలని నిశ్చయించ బడింది అయితే ఇప్పటివరకు అలక్ష్యం నెరవేరలేదని శ్రీ శ్రీనివాసన్ అన్నారు.

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఇతర అధికారులకు స్వాగతం చెప్పుతూ కర్నూలుజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ యన్ శ్రీనివాసన్ ప్రస్తుతం ప్రమాణ పత్రాలు స్వీకరించడానికి ఇక్కడికి చేరిన 179 మందిలో ఎక్కువ మంది ప్రభుత్వ బోధన కళాశాలకు చెందిన విద్యార్థులని వారిలో 41 స్త్రీలున్నారని తెలిపారు స్త్రీలలో కళాశాల ఉపాధ్యాయినులు కూడా ఉన్నారు. వీరుకాక సంధ్యాల మాచ్చాపురం బనగానిపల్లి ముప్పగుళ్ళ కేంద్రాలలో రెండు వందల మంది రైఫిల్ శిక్షణ పొందుతున్నారని ఇది వరలో శిక్షణ పూర్తి చేసినవారితో జిల్లా మొత్తంమీద శిక్షణ పొందిన వారి సంఖ్య 480కి మించుతుందని అన్నారాయన

రైఫిల్ శిక్షణ సాధ్యమైనంత ఎక్కువ మందికి ఇవ్వగలిగినందుకు జిల్లా సూపరింటెండెంటును దక్షిణ ప్రాంతంలోని ఇతర పోలీసు అధికారులను అభినందించి. డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ వి. శ్రీనివాసన్ రైఫిల్ శిక్షణ పూర్తిచేసిన 189 మందికి ప్రమాణ పత్రాలు అందచేశారు.

కర్నూలుడిప్యూటీసూపరింటెండెంటు ఆఫ్ పోలీసు శ్రీ పి. వి. వాలాయణ రెడ్డి వందన సమర్పణం చేశారు.

[illegible] అనంతపురండిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ వి. శ్రీనివాసన్ ఇక్కడి పోలీస్ పెరేడ్ మైదానంలో స్థానిక హోమ్‌గార్డుల పెర్మనెంట్ పెరేడ్‌లో వందనం స్వీకరించారు.

ప్రస్తుతం కర్నూలులో 140 పెడెట్లుగల బాలుర హోమ్‌గార్డుల కంపెనీలు ఉన్నాయి వీటిలో [illegible] రెండు కంపెనీలు ఏర్పాటు చేయడమైనదని తెలుస్తున్నది.

నగరంలో శ్రీ ఖాల్సా

దేశ రక్షణ కృషిపై ఉపన్యాసాలిస్తున్న ప్రతికా రచయిత

హైదరాబాదు, నవంబర్ 11 (పి.టి.ఐ)

దేశ రక్షణకై ప్రజలను సన్నద్ధులను చేయడానికి ఉపన్యాసాలిస్తూ గత 36 మాసాలుగా దేశంలో సర్వత్రిస్తున్న డాక్టర్ అమర్ సింగ్ ఖాల్సా ఈనెల ఇక్కడ తన కార్యక్రమం ప్రారంభించారు.

ఒకప్పుడు పరిహాదు ప్రాంతీయ కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షుడుగా పని చేసి, ప్రస్తుతం లక్నోలో ఒక మాసపత్రికకు సంపాదకుడుగానున్న డాక్టర్ ఖాల్సా తన ప్రయత్నంలో ఒక్క పంజాబ్ మినహా యావచ్చారతం పర్యటించాలని పి.టి.ఐ. విలేఖరితో చెప్పారు. చైనా, పాకిస్తాన్ దేశాల నిరంతర యుద్ధ ప్రమాదాలను శక్తిమంతంగా ఎదిర్కొనడానికి ఏకైకమార్గం ప్రజలను యుద్ధ సన్నద్ధులను చేయడమేనని ఆయన అన్నారు. చైనా మనపై దాడి చేసిన తర్వాత, తాను ఈ ఉద్దేశ్యంతోనే 1962 నవంబర్ 11వ తేదీన తన స్వస్థలం నుంచి పర్యటన ప్రారంభించానని ఆయన చెప్పారు.

తాను పర్యటించిన ప్రాంతాలలో కాలేజీ, స్కూళ్ళవిద్యార్థులు కార్మికులు వ్యాపారవాదుల సమూహాల నభ్యులకు శ్రీ ఖాల్సా ఉపన్యాసాలిస్తారు.

వ్యవసాయ ఇంజనీర్లకు హెచ్చు జీతాలు

అవసరమని కేంద్ర ఆహారమంత్రి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 11 యు; ఎన్. ఐ

కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ మాట్లాడుతూ మేధావులు, నిపుణులైన వ్యవసాయ ఇంజనీర్లకు ఈ వృత్తిపట్ల ఆకర్షణ శక్తి గలిగించడానికి వారికి మంచి జీతాలు ఉద్యోగావకాశాలు కల్పించాలని పొక్కి చెప్పారు;

భారత వ్యవసాయ ఇంజనీర్ల మూడు రోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ వ్యవసాయ ఇంజనీర్ల ప్రాముఖ్యతను మనం గుర్తించాలని. వ్యవసాయ విప్లవాన్ని సాధించడానికి ఇది చాలా అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు

లండన్‌లో నర్సుగా పనిచేస్తున్న విజయకుమారి దాస్

లండన్, నవంబర్ 11

న్యూఢిల్లీ నివాసి కుమారి విజయకుమారిదాస్ లండన్, విటింగ్టన్ హాస్పిటల్‌లో మంత్రసానిగా పనిచేస్తున్నారు. లండన్‌లో ఇటీవలజరిగిన మంత్రసానులూ, నర్సులసభలో ఆమె పాల్గొన్నారు. ప్రతివంవత్సరమూ యీ సభ సందర్భంలో జరిగే ప్రదర్శనను ఆమె చూచారు. ఇటి ప్రదర్శనలలో అది 50వ ప్రదర్శన.

ఈ సభ సందర్భంలో నర్సింగ్ విద్యలో నిష్ణాతులు 24 ఉపన్యాసాలిస్తున్నారు. వృత్తివిషయాలన్నింటినీ బాగా తెలుసుకొనడానికి ప్రదర్శన ఉపయోగపడినదంటూ మిస్ దాస్ ఇటా చెప్పారు. "వార్డులో ఉన్నంతసేపూ నర్సులకు రోగులకు ఉపచారం చేయడంతోనే సరిపోతుంది. ఇంటికి వచ్చిన తరువాత చదువుకు సేందుకు తీరిక ఉండదు. కొద్ది వ్యవధిలో అనేక అంశాలను ఈ ప్రదర్శన నర్సులకు తెలియజేస్తుంది."

సినిమా డైరీ

తెలుగు

దీపక్	-	మనుమలు-మనుమలు
కమల్	-	ఇల్లాలు
రాజేశ్వరి	-	ఇల్లాలు
ప్యారడైజ్	-	ప్రచండభైరవి
పాగల్	-	పతివక్కు కాయి
అంజలి	-	పతివక్కు కాయి
అశోక్	-	ప్రచండభైరవి
రహస్యమహల్	-	విలువామా
అమర్	-	సింగపూర్ సి ఐ డి

హిందీ

ప్రభాత్	-	లుకేలా
నటరాజ్	-	లుకేలా
అలంకార్	-	కాష్ దీప్
దిల్వాడ్	-	కాష్ దీప్
బసంత్	-	వక్
అజంతా	-	వక్
విజయ్	-	మేరెనమ్
మినర్వా	-	శ్రీమాన్ ఫంటూష్
జమ్‌రూడ్	-	ఆఫీసర్ కా బేటా
రాయల్	-	జేబాగ్
ప్రభాత్	-	దూర్ కి ఆవాజ్
మనోహర్	-	భొలాదిముల్కు
పాలెస్	-	శ్రీమాన్ ఫంటూష్

ఇంగ్లీషు

నవరంగ్	-	పాసిక్ ఇవ్ ఖ్యాంకాన్
ప్రాజా	-	అండర్ ది యమ్ యమ్ టి
డ్రీమ్‌లాండ్	-	దిగోల్డ్ రష్
ఎంపిరి	-	పానిమూన్ హోటల్
టివోలి	-	కెడీ ఫ్రమ్ స్టోరీ
క్రిస్ట్ హౌస్	-	అలామెం

కాశ్మీర్‌పై సోవియట్ మధ్యవర్తిత్వానికి పాకిస్తాన్ అంగీకారం

చర్చలకై త్వరలో మాస్కోవెళ్ళనున్నట్టు భుట్టో ప్రకటన

రావల్పిండి నవంబర్ 11 (ఎ ఎన్ పి)

కాశ్మీర్ సమస్యపై రష్యా మధ్యవర్తిత్వ ప్రతిపాదనను పాకిస్తాన్ అంగీకరించినదని పోలియట్ రాయబారితో ముఖ్యమైన చర్చలు జరపడానికై తాను త్వరలో మాస్కోవెడుతున్నానని పాకిస్తాన్ విదేశాంగమంత్రి భుట్టో నేడిక్కడ చెప్పారు

సోవియట్ ప్రతిపాదనను అంగీకరించినట్టు సోవియట్ అధికారులకు తెలియజేసామనీ ఈ విషయంలో ఇక్కడే చొరవ గైకొనవలసి ఉన్నదని భుట్టో అన్నారు

సోవియట్ ప్రతిపాదనపై ఇండియా అభిప్రాయం ఏమిటో తనకు తెలియదని ఆయన అన్నారు

ఇండియాకు సోవియట్ ఆయుధసహాయాన్ని సూచిస్తూ చర్చలలో తాను ప్రవేశించగలనని చెప్పారు.

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అమెరికా పందర్శనకు [illegible] మరియు [illegible] మధ్య [illegible] భుట్టో అన్నారు.

Go For
Statesman
FOUNTAIN PEN INKS
MANUFACTURERS
INK INDUSTRIAL COOP. WORK CENTRE
1/NEW BHOIGUDA Phone-72517 SECUNDERABAD

చవాన్‌కు ఘనస్వాగత మివ్వాలని నగరకాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 11

పాకిస్తాన్‌తో విజయవంతంగా పోరాడి ఈనెల 18న మొదటి సారి 8 నగరానికి వస్తున్న భారత రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్‌కు ఘనమైన స్వాగతం వెయ్యి దాకా అధిక సంఖ్యలో హాజరుకావలసినదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ.రం పత్యనారాయణ జంట నగరాల పౌరులకు నేడు విజ్ఞప్తి చేసారు

కేంద్ర రక్షణ మంత్రి ఈనెల 18 వ తేదీ ఉదయం ఇక్కడికి వచ్చినప్పుడు విమానాశ్రయవద్ద ఆయనకు హార్దిక స్వాగత మివ్వడం జరుగుతుందనియన అన్నారు సుల్తాన్ బజార్‌లోని మహిళా కళాశాల ఆవరణలో జరిగే సభలోకూడ రక్షణ మంత్రి శ్రీ చవాన్ ప్రసంగిస్తారని శ్రీ సత్యనారాయణ తెలిపారు. కేంద్ర రక్షణ మంత్రికి స్వాగతంయివ్వడానికి ఆయన ప్రసంగించే సభకు అంట నగరాల పౌరులు అధిక సంఖ్యలో హాజరు కావాలనని అభిప్రాయపడ్డారు.

"ఆంధ్రజనత" కార్మికసంఘం ఎన్నికలు

హైదరాబాద్, నవంబర్ 11

ప్రదేశ్ కాంగ్రెస్ యాజమాన్యంలో నడుస్తున్న "ఆంధ్ర జనత" దిన పత్రిక కార్మికులు కామేడ్ అమోలక్ రామ్ అధ్యక్షుడుగా యూనియన్ స్థాపించుకొన్నారు శ్రీ రామిరెడ్డి ఉపాధ్యక్షుడుగానూ శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగానూ, శ్రీ రామచందర్ కార్యదర్శిగానూ, శ్రీ ఎల్ ఎల్ నారాయణ కోశాధికారిగానూ ఎన్నికైనారు మరో ఆయిదుగురు కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైనారు

తిరుమలగిరి సైనిక ఆసుపత్రి ముఖ్యమంత్రి సందర్శన

హైదరాబాద్, నవంబర్ 11 (యు ఎన్ ఐ)

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు సతీసమేతంగా తిరుమలగిరిలోని వాయుసేన ఆసుపత్రిని దర్శించి అక్కడి చికిత్స పొందుతున్నజవానులకు పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు. తరి గడియారాలు, కలాలు పంచారు కూడా ఆయన వారికి జవాన్లకు దారు ముఖ్యమంత్రి ఒక్కొక్కరి మంచం దగ్గరికి వెళ్ళి వారి యోగక్షేమాలు విచారించి వారు తొందరగా కోలుకోవాలని కోరారు.

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన స్త్రీపురుషులకుశుభవార్త

ఈ దివిమే తమకు సరించిన శరీరము తిరిగి తమపూర్వోన్నత శరీరమును పొంద వలెనన్న విశ్వసనీయ కిక్కు 24 సంవత్సరముల అనుభవము కల్గిన డా॥ రానా గారితో కలిసి సంప్రతించండి. కొత్త ఆరోగ్యం పొందండి. వ్యాధి ఏ కారణమువల్ల వచ్చినా వారే నివుంచకపోయారో. హస్తవాసికి ప్రత్యేక సూచనాశాస్త్రము సమ్ముఖముతో చికిత్సపొందండి. దీర్ఘవ్యాధులను అవుపశమనం పొందండి. పరమాణు ఐంహీనత (వైరస్) ఒకవారములో నివారణ. ఇంకా స్త్రీలకు ఏమాత్రము సంబంధమైన అనేక వాధలు అబ్బురము కాగా రానా శ్రద్ధతో పరిశీలించగలరు. అత్యుత్తమమైన వైద్య సలహా నివ్వగలరు. విశేషంకూడా చికిత్స జరుపబడును. చికిత్స రహస్యముగా మంచబడును.

వేళలు: ఉ॥ గం. 8 నుండి 1-00 వరకు సా॥ 4నుండి 8 వరకు

రానా క్లినిక్

పై॥ యం.సి.ఎ. బస్టాండు ఎదుట నారాయణగూడ, హైద్రాబాద్

అమ్మకమునకు

మోర్టార్ మిల్లర్. మోడల్ '68, ఇండియన్ లిస్టెడ్, జేమ్స్‌మేక్, మంచి కండిషన్‌లో నున్నవి.

సంప్రదించండి:—

యూసఫ్ గుల్షన్, 764 లింగంపల్లి

టెలిఫోన్ నం; 33184

ఉదయం 9 సాయంకాలం 6గంటలకు

(BAP)

అమ్మకమునకు

కరీంనగర్‌లో సెంట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ప్రక్కనున్న సెం॥ 2-9-49గలది ప్రస్తుతం ఆఫీసు కావలసినవారు దిగువ వ్రాయబడిన అడ్రసువారితో సంప్రతించండి.

ఇట్లు

కన్యలాలుబల్లదా

సిద్దపేట ఫోన్: 21

(R-3499)

మీ అభిమాన సినిమానటుని ప్రత్యక్షం

ఇండియా ఇబ్బందుల పట్ల రష్యా సానుభూతి

కాల్ ఏర్పాటుచేసిన విందులో సోవియట్ ఉపప్రధాని ప్రసంగం

మాస్కో, నవంబర్ 11 (పి.టి.ఐ.) ఇండియా యెదుర్కొంటున్న కష్టాలు శాంతియుతంగా పరిష్కారమవ్వడానికి సోవియట్ రష్యా సంపూర్ణ దృష్టితో ఇండియాకు సహకరించనిందుకు" ఆయన కృతజ్ఞతను వెల్లడించారు.

భారత ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి గౌరవార్థం ఇక్కడ ఇండియా రాయబారి శ్రీ టి.ఎన్. కౌల్ ఏర్పాటుచేసిన విందులో సోవియట్ ఉపప్రధాని ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

పాకిస్తాన్ లేక చైనా ప్రస్తావన ఏమీ తీసుకొనిరాకుండా సోవియట్ ప్రసంగిస్తూ "ఇండియా కష్టపరిస్థితులను యెదుర్కొంటూందని మేము సంపూర్ణంగా గుర్తించాము. ఐనప్పటికి ఇండియా శాంతి సౌజన్యాలతో మనుగడను కొనసాగించాలని మాత్రమే మేము కోరుతున్నామని అన్నారు.

ఈ విందులో మరొక ఉపప్రధాని కూడా పాల్గొన్నారు

ప్రారంభంలో ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి విదేశాల నిధి సంబంధాల సంఘం అధ్యక్షుడు ఎస్.ఎ. స్కొచ్కొవ్ విదేశ వాణిజ్య మంత్రి ఎం.ఎస్. పాటా విదేశ్ ప్రభుత్వంతో సంభాషణలు జరిపారు

ఏయే విషయాలపై ఈసంభాషణలు కొనసాగింది తెలియలేదు కాని, మేము విస్తృతమౌతున్న ఇండియా సోవియట్ సహకార వాణిజ్యరంగాలకువలంబించిన వివిధ విషయాలపై చర్చలు జరిగినట్టు తెలుస్తుంది.

ఇండియా - సోవియట్ సహకారం "క్రమాభివృద్ధి చెందుతూన్నదని, ఉభయ దేశాల, ఉభయదేశాల ప్రజల మధ్యగల మైత్రి మన్నాదావ సంబంధాలు దృఢతర మౌతున్నాయని" సోవియట్ చెప్పారు.

రెండు ప్రభుత్వాల విధానాలలోను భౌద్యత్వగల పెక్కు అంశాలు ఉన్నాయని, ఉభయదేశాలు శాంతి సముద్ధరణకై కృషిచేస్తున్నాయనే ఇండియా భావనావిధానాలతో సోవియట్ ప్రభుత్వంకూడా పొలుపుచుకొంటూందని ఆయన చెప్పారు

ఇండియాతో పోషణీయం స్థాపనకు అవరణమోగ్యమైన చర్యలు తీసుకొంటున్నట్టు శ్రీ కృష్ణమాచారి ప్రస్తావిస్తూ, సోవియట్ రష్యా సోవియట్ రష్యా ఇండియాకు సహకరించినందుకు" ఆయన కృతజ్ఞతను వెల్లడించారు.

ఇనోలు గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

మహబూబ్‌నగర్, నవంబర్ 10

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట పంచాయతీ సమితిలోని ఇనోలు గ్రామంలో గత నెల 27వ తేదీ నుండి మూడు రోజులపాటు జరిగిన గ్రామ సహాయకుల శిక్షణ శిబిరాన్ని సమితి అధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డి ప్రారంభిస్తూ జైహింద్ జైజవాన్ నినాదాన్ని వివరించారు ఈ వివాదాలు అచ్చంపేట సమితి ప్రారంభించిన వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం విశేషాలను ఆయన తెలియజేశారు. ప్రతి గ్రామంలోను కంపోస్టు పిట్లు ఏర్పాటు చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ప్రతి కుటుంబం ఒక కంపోస్టు పిట్టు ఏర్పాటు చేసుకోవాలని శ్రీ గోపాలరెడ్డి అన్నారు ఒక గ్రామంలో 500 కంపోస్టు గుంటలు నిర్మాణమయితే ఆ గ్రామానికి చెందిన గ్రామసేవకునికి ఒక సైకిలును బహుకరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

అచ్చంపేట సమితి స్పెషల్ గ్రేడ్ బి.డి.వో సమితి దేవట్టినసమాజాభివృద్ధి కార్యక్రమం కింద జరిగిన కృషిని వివరించారు ఎస్.ఇ.వో శ్రీ కె. దశరథం అత్యవసర పరిస్థితిలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం ప్రాముఖ్యాన్ని వివరించారు వివిధ రంగాలలో గ్రామీణ వలంటీర్ దళాలు నిర్వహించవలసిన కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు డాక్టర్ ఎం.ఎ. సుబాన్ శ్రీ కె. కృష్ణారెడ్డి శ్రీ మహమ్మద్ శ్రీ పి. శాలనరసయ్య శ్రీ డి. సీతారామమూర్తి శ్రీ హైదర్ అలీ శ్రీమతి డి. రుక్మిణి ఉపన్యసించారు శ్రీ ఎస్. వెంకటనారాయణరెడ్డి మండలపరిషత్ ఛైర్మన్.

50 లక్షల రూపాయల పాఠ్యగ్రంథాల ముద్రణ

ప్రభుత్వ ప్రెస్ కార్యకలాపాలపై డైరెక్టర్ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 10 (పి.టి.ఐ.)

పాఠ్యగ్రంథాల ప్రచురణకై రాష్ట్ర ప్రభుత్వం 1968-69 సంవత్సరంలో పెల కొల్పిన పాఠ్య పుస్తకాల ప్రెస్ సంవత్సరానికి 60 లక్షల విలువైన స్కూలు పుస్తకాలు ముద్రిస్తోంది. ఇందులో చాలా భాగం తెలుగే ఇతర ప్రెస్సులలో 20-25 లక్షల విలువైన పాఠ్య పుస్తకాలు అచ్చువేయడం జరుగుతోంది

పాఠ్య పుస్తకాలపై ప్రచురణకర్తలు అడ్డమన్న విపరీత లాభాలు భారం విద్యార్థులపై పడకుండా అరికట్టడానికి పాఠ్య గ్రంథాల స్థాయిని పెంచడానికి ఈ ప్రెస్ స్థాపన జరిగిందని ఈ ప్రెస్ డైరెక్టర్ శ్రీ ఎస్. జాలాయణ రావు పత్రికల వారికి చెప్పారు. ఈ ప్రెస్‌కై పెట్టుబడి పెట్టిన 80 లక్షల రూపాయలు తిరిగివెల్లించడం జరిగిందని ఇతరచోట్ల అచ్చయిన పుస్తకాలకంటె ఇక్కడ అచ్చయిన పుస్తకాలు ధర తక్కువ, నాణ్యం ఎక్కువ అని కూడా ఆయన అన్నారు.

2,65,000 పాఠ్యపుస్తకాలు పుస్తకాలు ముద్రణలో పారంభమైన ఈ ప్రెస్ ఇప్పుడు నిండవ తరగతి పుస్తకాలవరకు అచ్చువేస్తోందని కొన్ని ఇతర రాష్ట్రాలలో కూడా పాఠ్య గ్రంథాల వ్యాపారం జాతీయంచేయడం జరిగినప్పటికి, ఒక్క మన రాష్ట్రంలోనే ఇందుకోసం ప్రత్యేక ముద్రణాలయం నెలకొల్పారని ఆయన అన్నారు.

ప్రెస్‌ను మరింత శక్తివంతంగా నడిపించడానికి ఒక పాఠ్యగ్రంథాల కార్పొరేషన్ స్థాపించడం జరుగుతోందని ఆయన చెప్పారు

లాభాలు సంపాదించాలనే ఉద్దేశం ప్రెస్‌కు లేనప్పటికి 10-15శాతం పొదుపు సాధించడం కొత్తగా ఆయన అన్నారు

2,65,000 విలువైన పుస్తకాలను అచ్చువేయగలని ప్రెస్ ప్రయత్నిస్తోందని ఇండియాకోసం ప్రెస్‌ను ఆధునీకరించడానికి తీసుకోదలచిన చర్యలను ఆయన వివరించారు

పాఠ్య పుస్తకాలపై ప్రచురణకర్తలు అడ్డమన్న విపరీత లాభాల భారం విద్యార్థులపై పడకుండా అరికట్టడానికి పాఠ్య గ్రంథాల స్థాయిని పెంచడానికి ఈ ప్రెస్ స్థాపన జరిగిందని ఈ ప్రెస్ డైరెక్టర్ శ్రీ ఎస్. జాలాయణ రావు పత్రికల వారికి చెప్పారు. ఈ ప్రెస్‌కై పెట్టుబడి పెట్టిన 80 లక్షల రూపాయలు తిరిగివెల్లించడం జరిగిందని ఇతరచోట్ల అచ్చయిన పుస్తకాలకంటె ఇక్కడ అచ్చయిన పుస్తకాలు ధర తక్కువ, నాణ్యం ఎక్కువ అని కూడా ఆయన అన్నారు.

2,65,000 పాఠ్యపుస్తకాలు ముద్రణలో పారంభమైన ఈ ప్రెస్ ఇప్పుడు నిండవ తరగతి పుస్తకాలవరకు అచ్చువేస్తోందని కొన్ని ఇతర రాష్ట్రాలలో కూడా పాఠ్య గ్రంథాల వ్యాపారం జాతీయంచేయడం జరిగినప్పటికి, ఒక్క మన రాష్ట్రంలోనే ఇందుకోసం ప్రత్యేక ముద్రణాలయం నెలకొల్పారని ఆయన అన్నారు.

ప్రెస్‌ను మరింత శక్తివంతంగా నడిపించడానికి ఒక పాఠ్యగ్రంథాల కార్పొరేషన్ స్థాపించడం జరుగుతోందని ఆయన చెప్పారు

లాభాలు సంపాదించాలనే ఉద్దేశం ప్రెస్‌కు లేనప్పటికి 10-15శాతం పొదుపు సాధించడం కొత్తగా ఆయన అన్నారు

2,65,000 విలువైన పుస్తకాలను అచ్చువేయగలని ప్రెస్ ప్రయత్నిస్తోందని ఇండియాకోసం ప్రెస్‌ను ఆధునీకరించడానికి తీసుకోదలచిన చర్యలను ఆయన వివరించారు

నగరంలో రోడ్‌పైన గ్రాఫిక్ గుర్తులకు సిమెంటు రాళ్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

నగరంలోని సిమెంటు బాటు రోడ్ పైన మన్నులో వేసిన గ్రాఫిక్ గుర్తులకు బదులుగా మన్నులో పూతపూసిన ఇటుకరాళ్లు పాతివేస్తారు.

నిన్న పత్రికాహ్వానం అబిడ్ రోడ్డుపైన బాటాగేసి అడుగుల దూరంలో ఒక్కొక్క సిమెంటురాయి వంతున ప్రయోగించారు. ముగ్గురిలో కార్పొరేషన్ నగర ఇంజనీర్ శ్రీ గోపాల్ రెడ్డి పాల్గొంటారు. ఈ ప్రయోగం ఉపయోగకరంగా ఉన్నట్లు తెలుస్తుంది.

సిమెంటురాళ్లను వెలకొల్పడానికి పారిశుద్ధ్యశాఖలో ఎక్కువ ఖర్చు అయినప్పటికి దీర్ఘకాలప్రయోజనం దృష్ట్యా ఇది లాభదాయకమైన ప్రయోగమేనని కార్పొరేషన్ అధికార ప్రతినిధి చెప్పారు

మామూలుగా రోడ్ పైన వేసే మన్నపు గుర్తులు చెరిగిపోయినప్పుడల్లా తిరిగి దిద్దుబాటు చేయవలసి వచ్చేది. ఈ సందర్భంలో అటువంటి అదనపు ఖర్చు వుండదు

కార్పొరేషన్ అధికారులు రోడ్ పైన గ్రాఫిక్ గుర్తులను వేసే సందర్భంలో పోలీసు శాఖ ఉద్యోగులు తోడ్పాటు వుంటుందని ఆయన చెప్పారు

సరోజినీదేవి స్మారక గ్రంథాలయం ఎన్నికలు

సికింద్రాబాద్, నవంబర్ 11

సికింద్రాబాదు ఘాసమండీలోని సరోజినీదేవి స్మారక గ్రంథాలయం 11వ వార్షిక సర్వసభ్య సమావేశం శ్రీమతి సుశీలాదేవి అధ్యక్షతనజరిగింది సంస్థ కార్యదర్శి శ్రీ వి. బాలప్ప సమర్పించిన వార్షిక నివేదిక ఆదాయవ్యయాలను సమావేశం ఆమోదించింది సమావేశంలో గ్రంథాలయం పాలక వర్గానికి జరిగిన ఎన్నికలలో ఈ క్రింది వారు ఎన్నికైనారు

అధ్యక్షుడు ఉపాధ్యక్షులు శ్రీ యాదులు వి. రాములు యం. కృష్ణమూర్తి కార్యదర్శి శ్రీ వి. బాలప్ప కోశాధికారి శ్రీ ఎ. పండరి. సంయుక్త కార్యదర్శులు శ్రీ యాదులు వి. లింగం, యం విఠల్ పట్టులు శ్రీ యాదులు యం నిత్యబాధం కె. పాండు వి.ఎస్. వరసింహారావు జి. సోమయ్య వి. నరసింహ.

పంటలు దెబ్బతిన్నందున నిరుద్యోగులైన గ్రామీణ ప్రజలకు పనుల కల్పన

ఇరిగేషన్ మంత్రి సుబ్బారెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11

రాష్ట్ర వ్యవసాయ నీటి వనరుల శాఖల మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి నిన్న తన శాఖ అధికారులతో వంటలు దెబ్బతిన్న జిల్లాలలోని గ్రామీణులను ముఖ్యంగా ఆ ప్రాంతాల రైతులకష్ట నష్టాలను వినియోగించుకొనడానికి కై కొనవలసిన చర్యల గురించి చర్చలు జరిపారు.

తర్వాత మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తాను అధికారులతో జరిపిన చర్చలను పురస్కరించుకొని ఒక నివేదికను తయారు చేసినదానిని ఈ నెల 14న జరిగే మంత్రివర్గ సమావేశానికి అందచేస్తానని అన్నారు మంత్రివర్గ సమావేశం ఈ నివేదికను పరిశీలించగలదని ఆయన తెలిపారు రాష్ట్రంలో వంటలు దెబ్బతిన్నవన్నవి ప్రాంతంలో వంటదేహం లేదని దీనివల్ల పరిస్థితి బాగాలేదని అయితే దీని గురించి ఆందోళన చెందవలసిన అవసరంలేదని మంత్రి పేర్కొన్నారు రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తులు గతంలోకన్నా ఈ సారి మిగులుగానే వుండగలవని అయితే మొక్కజొన్నమీద ఈమిగులు కొంతవరకు తగ్గవుండగలదని ఆయన అన్నారు దీని వల్ల ఇతర రాష్ట్రాలకు జరిగేరవాణాకు కొంత యిబ్బంది ఏర్పడవచ్చునని ఆయన అన్నారు. ఆహారధాన్యాల కార్పొరేషన్ ద్వారా జిల్లాలలో నియ్యం ధాన్యం నిల్వలను పెంచి వంత పరకు సేకరించి వాటిని నిల్వచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్థానిక అవసరాలను గమనించిన తర్వాత మిగిలిన తరుగు ప్రాంతాలకు వాటిని తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు

రాష్ట్రంలో సేకరించిన నిల్వలను రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఆహార ధాన్యాల కార్పొరేషన్ ఇతర రాష్ట్రాలకు తరలించదని వ్యవసాయ మంత్రి స్పష్టం చేశారు.

పర్మిట్లద్వారా నియ్యం నిల్వల అమ్మకం వాటి రవాణాను క్రమబద్ధం చేయడానికి రైతులు పండించే ధాన్యానికి పై విధంగా తెలిపిన విధించడానికి ప్రభుత్వం సంకల్పించిందన్నారు పట్టోపుల రైతుకు జిల్లా కలెక్టర్ అనుమతి పొందకుండా నియ్యం అమ్మడానికి వీలువుండదన్నారు

విశాఖపట్నం జిల్లాలో కొన్నివంటలు దెబ్బతిన్నదని కొద్ది రోజులలో అక్కడ వర్షాలు పడితే కొన్ని కొత్తవంటలు వేయడానికి వీలవుతుందని వ్యవసాయ మంత్రి తెలిపారు, ఆయన విశాఖజిల్లాలో పర్యటించి మొన్న సగరాత్రికి తిరిగి వచ్చారు అదిలాబాదు జిల్లా మినహా మిగిలిన అన్ని జిల్లాలలోను కొన్నివంటలు పరిస్థితి లేనిట్టుగా వున్నట్టు మంత్రి పేర్కొన్నారు

రాష్ట్రంలోని తరుగు ప్రాంతాలకు ఆహార ధాన్యాలను సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి చెప్పారు

వచ్చే జనవరి ఒకటవ తేదీనుండి హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలోను ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి విశాఖపట్నంలోను చట్టబద్ధమైన రేషనింగు అమలులోకివస్తుందని ఆయనఅన్నారు

రక్షణనిధికి సికింద్రాబాదు రైల్వే సిబ్బంది విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, నవంబర్ 11

సికింద్రాబాదు రైల్వే సెక్షన్‌లో వివిధ విభాగాల ఉద్యోగులు దేశరక్షణనిధికి 4,828 రూపాయలు విరాళం ఇచ్చారు గార్డుల సంఘంతరఫున నిధికి 1001 రూపాయల మొత్తాన్ని విరాళం యిచ్చింది సికింద్రాబాదులోని రఘువీర్ చరణ్ బాంక్ అనే ఒక సీనియర్ రక్షణనిధికి ఐచ్ఛికంగా యిచ్చే ఐదు రూపాయలతోపాటు 25 రూపాయల విరాళం యిచ్చాడు. ఈ మొత్తాన్ని ప్రధానిశాస్త్రికి పంపాడు

సికింద్రాబాదు రైల్వే సెక్షన్ సిబ్బంది రక్షణనిధికివిరాళంగా యిచ్చిన 6829-49 రూపాయల మొత్తాన్ని సెక్షన్ మానేజరింగెడెంటు శ్రీ వి. ఎస్. దయాళంకర్ సికింద్రాబాద్ డివిజన్ సూపరింటెండెంటు శ్రీ ఎ. ఆర్. సుందరరాజన్‌కు అందచేశారు.

మధ్య ప్రదేశ్‌లో పంటల పరిస్థితి

ఆహార మంత్రి ఆందోళన

భోపాల్, నవంబర్ 11 (పి.టి.ఐ.)

మధ్యప్రదేశ్‌లో మామూలుగా పాలిసా 86 లక్షల టన్నుల వరిపంట పండేదని, ఈ సంవత్సరం దాదాపు 21 లక్షల టన్నులు తగ్గిపోతుందని, ఆహార మంత్రి శ్రీ గౌతమశర్మ పేర్కొన్నట్టు పత్రికల వారికి చెప్పారు

రాష్ట్రంలో వ్యర్థమైన వర్షాలవల్ల ఏర్పడిన ఆహార ధాన్యాల కొరతపై కేంద్ర ఆహార మంత్రితో చర్చలజరిపి పేట ఉదయం ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన శ్రీ శర్మ, ఈ పరిస్థితిని ఎట్టుకొనడంలో సహాయం చేయడానికి కేంద్రం సాగ్గానం చేసిందని అన్నారు. అయితే ఈ విషయంలో కేంద్రం దేశం మొత్తం అవసరాలను దృష్టిలో పెట్టుకొనే సహాయం చేస్తుందని ఆయన అన్నారు

రాష్ట్రంలో ఆహారపరిస్థితి తీవ్రంగా వుందటూ ఆహారమంత్రి రాష్ట్రంలోని కొండజాతివారునివసించే ప్రాంతాలలో విశేషంగా అవసరమైన కొన్ని పంటలో కూడా తగ్గుదల ఉంటుందని అన్నారు. గత సంవత్సరంలో కొన్న పంట 17 లక్షల టన్నులనీ ఈ సంవత్సరం 5 లక్షల టన్నుల తగ్గు ఉండవచ్చునని ఆయన అంచనా వేశారు

మధ్యప్రదేశ్ మామూలుగా మిగులు రాష్ట్రంగానే ఉండేదని కాని ఈ సంవత్సరం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయడంపోయి ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకోవలసి రావచ్చునని శ్రీ శర్మ అన్నారు

గోధుమపంట విషయంలో ఇప్పటికి కొంత ఆశ ఉన్నదని శ్రీ శర్మ చెప్పారు

మధ్యప్రదేశ్ రాష్ట్రానికివీటి వారు దండగోసం 3 వేల డిపోలో వంపులు 1 వెయ్యి సహకార వంపులు ఇవ్వడానికి కేంద్రం అంగీకరించిందని కూడా శ్రీ శర్మ చెప్పారు. ఇండియాలో ఇయా రైస్ ట్రాక్టర్లుకూడా పనిచేస్తాయి ఈ పనిముట్టు కొన్ని వంటలు వేయించడానికి ప్రత్యేకించడం జరుగుతుందని ఉదాహరణకు డిసెంబర్ వరకు విత్తనం వేయడానికి అవకాశం ఉన్న గోధుమ పంట అని ఆయన చెప్పారు

వేలకొద్దీ కొటాయిన 5 లక్షలటన్నుల గోధుమలు కాక అదనంగా మరికొన్ని వస్తువులు చేయడానికికూడా కేంద్రం అంగీకరించిందని ఆయన చెప్పారు ఈ పేలమంచి గోధుమల కోటా పెంచించడం జరుగవచ్చునని కూడా ఆయన అన్నారు.

కలకత్తా మదరాసు బొంబాయిలను పంపిణీ చేయడానికి ఆహార ధాన్యాల పంపిణీ విధానం పరిశీలించాలని కూడా కొంటున్నట్టు ఆయన తెలియజేశారు ఆ విధానాన్ని మధ్యప్రదేశ్ ప్రాంతంలో విశేషంగా అవసరమైన కొన్ని పంటలో కూడా తగ్గుదల ఉంటుందని అన్నారు. గత సంవత్సరంలో కొన్న పంట 17 లక్షల టన్నులనీ ఈ సంవత్సరం 5 లక్షల టన్నుల తగ్గు ఉండవచ్చునని ఆయన అంచనా వేశారు

గాంధీ ఆస్పత్రి

గాంధీ ఆస్పత్రి వైద్యాధికారులు నిల్వింది రక్షణనిధికి 8261 రూపాయలు విరాళం యిచ్చారు. ఈ మొత్తంలో 1,631 రూపాయలను జవాహర్ కుటుంబాల సంక్షేమనిధికి జమకట్టారు మిగిలిన మొత్తాన్ని కాశ్మీర్ ముఖ్యమంత్రి సహాయనిధికి పంపారు

ఘట్టుఉప్పల

ఘట్టు ఉప్పల పాఠశాల విద్యార్థి సంఘ పక్షాలు గ్రామంలో 44 రూపాయల మొత్తాన్ని సేకరించి రక్షణనిధికి సమర్పించాము స్థానిక సమాజాలు శ్రీ యాదులు ఎస్. రాములు ఎస్. పెద్ది రాములు ఎస్ సత్యయ్య రక్షణ నిధికి విడి విడిగా ఐదు రూపాయల విరాళం యిచ్చినట్టు విద్యార్థిసంఘ కార్యదర్శి ప్రకటించారు

నిజామాబాద్

నిజామాబాద్ ప్రభుత్వ బహుళార్థ సాధక ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు జాతీయ రక్షణనిధికి 309 రూపాయలు విరాళంగా ఇచ్చినట్టు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామచంద్రసింగ్ వల్ల తెలుస్తుంది

ప్రభుత్వ సిబ్బంది వినియోగదారులకు ఆపరేటివు స్టోర్సు సిబ్బందికూడా వారికి లభించిన ఒకరోజు వేతనం 40-77 రూపాయలు జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇచ్చారు.

రాయదుర్గం ఉపాధ్యాయుల సభ

(ఆంధ్రభూమి విలేఖరి)

రాయదుర్గం, నవంబర్ 11

ఇటీవల ఇక్కడ జరిగిన సాంఘిక ఉపాధ్యాయుల సమావేశంలో రాష్ట్రశాసన మండలి సభ్యుడు శ్రీ విజయరామరాజు పాల్గొనగలేకపోయారు సమావేశానికి రాయదుర్గం హాయ్యర్ సెకండరీస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామచంద్రరావు అధ్యక్షత వహించారు సమావేశంలో శ్రీ విజయరామరాజు పాల్గొనగలేకపోయినందుకు ఉపాధ్యాయులకు కల్పించవలసిన కొన్ని సౌకర్యాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళారని వాటిని పరిశీలించగలనని ఆయన వారికి చెప్పారని అన్నారు సంఘీభావాన్ని పెంపొందించుకొన వలసిందని శ్రీ విజయరామరాజు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేసారు రాయదుర్గం ఉపాధ్యాయులు అయనకు నిధిని సమర్పించారు. శ్రీ శాలిరావు వందన సమర్పణ చేశారు.

విదేశ మారకద్రవ్య ఆర్జనకు చేతివృత్తుల ప్రాధాన్యం

కరీంనగర్ కలకరు ఉద్బోధ

కరీంనగర్, నవంబర్ 11

అఖిలభారత చేతివృత్తుల జాతీయ వందర్భంలో ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనానికి సూనిక జిల్లా కలెక్టర్ శ్రీ వి. రావు ఈ నెల 6వ తేదీనాడు జాతీయోత్సవం చేశారు అఖిలభారత చేతివృత్తుల జాతీయ సహకార జాతీయోత్సవం ఒకే సమయంలో జరగడం వలన ఆయన వంతృప్తి చెందిన దుకు ఆయన వంతృప్తి చెందిన దుకు ఆయన వంతృప్తి చెందిన దుకు

వాణిజ్యభూమి

నగర స్టాక్‌మార్కెట్‌లో వ్యాపార మాంద్యం

హైదరాబాదు నవంబర్ 11

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం ఏమీ జరగక ముగింపు ధరలన్నీ క్రిందటి ముగింపుధరల స్థాయిలోనే ఉన్నాయి

అర్జెంటీనా బాటాలు జావిజా:-

లెక్ సెయిల్స్:-అజమ్‌జాహి 44-00 డి. బి. ఎం 72-60, ఎమ్ ఎస్ కె 1-37 సి5 సిల్క్ 4-87 ఉస్మానియా 44-00 సూర్యలక్ష్మి 10-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00 సెంగన్ లెక్ సెయిల్స్ 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 10-00.

ఇంజనీరింగ్:- అల్విన్ మెటల్స్ 10-25. ఆంధ్రా పౌండ్రి 10-00 హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00 హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంత భాగం చెల్లించినది 7-60 మోటెడ్స్ ఇండియా 10-00

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్ 15-00. కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-50. బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12. హిందుస్థాన్ పోలిమర్స్ 100-00, హిందుస్థాన్ పోలిమర్స్ కొంత భాగం చెల్లించినది 50-00

మిశ్రమజాబితా- సింగరేణి కాలరీస్ 8-40, వజీర్ సుల్తాన్ టొబాకో 82-87. తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-00, హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75. ఆస్బెస్టాస్ సిమెంట్ 86-00 పన్నా మ సిమెంట్ 100-00. పోటర్సన్ 12-00, ఇండియన్ టెలాక్ పటర్స్ 100-00, ఇండియన్ టెలాక్ పటర్స్ కొంత భాగం చెల్లించినది 50-00. ఆటో పిస్టన్ మిలిటరీ 46-60 విజాం సుగర్ 58-40, ఫ్యూర్ పేపర్ 11-00

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ గుణాలు 4 3/4 శాతం (1978) 88-00 4 1/2 శాతం (1974 88-00. 4 1/4శాతం 1970 88-50 (1972) 88-00. 4 శాతం (1987 94-00 (1968) 94-00 (1969) 92-00. (1971 86-00. 5 1/4 శాతం (1977 98-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్సరఫరా 5 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం (1975) 94-00 5శాతం (1978) 93-00

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం 900-00

ప్రిఫరెన్స్ బాటాలజాబితా:- విజాం సుగర్ 5 శాతం 18-75 విజాం సుగర్ 4 శాతం 15-00 సిఫ్యూర్ పేపర్ 6 శాతం 82-75 సిల్క్ మిల్క్ 6 శాతం 126-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 87-00. పన్నా సిమెంట్ 9.8 శాతం ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5 శాతం 100-00. సూర్యలక్ష్మి 5 శాతం 11-00 సెంగన్ లెక్ సెయిల్స్ 5 శాతం 100-00 ఆంధ్రాపౌండ్రి 9 5 శాతం 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 9.5 శాతం 10-00.

రైల్వేలు- ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 210-00 ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

బొంబాయి రేటు

బొంబాయి నవంబరు 11

రేపటికోసం 11వ తేదీ యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపుధర 10-15 తిరిగి కొనుగోలుధర 10-00.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజీ

ముగింపుధరలు (నవంబరు 11)

మద్రాసు, నవంబరు 11

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం సజావుగా జరిగి కేలాలు కొద్ది కంపెనీల బాటాలకే పరిమితమైనాయి

పాంటింగ్స్‌లో కొట్టిన మలబార్స్ బాటాలధర 18పై సలు పెరగగా పెరియార్ కరమలై బాటాలలో క్రిందటి ముగింపు ధరలపాయిలోనే వేలాలుజరిగాయి.

లెక్ సెయిల్స్ నిర్లక్ష్యం చేయబడ్డాయి

మిశ్రమ జాబితాలో అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ బాటాల ధర 10 పైసలు పెరగగా ఇండియా సిమెంట్స్ బాటాలధర 2పైసలుమాత్రం తగ్గింది

వాయిదా జాబితా-

దక్కన్ సుగర్స్ 9-50. బ్లూమూన్ షుగర్స్ 2-07 కొచ్చిన్ మలబార్స్ 6-78 కజాలిడేలెడ్ కాఫీ 27-00 కొత్తగా లిస్టు అయిన 8-11 పెరియకరమలై 8-62 లక్ష్మి 120-00 మదురా 88-00 పాక్ ఇండియా సిస్టోత్ 101-00. తిరువాన్కూరు రేయాన్స్ 14-00 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-26 అశోక్ లేలాండ్ 8-00 దాల్మియా సిమెంట్స్ 11-69. ఇండియా సిమెంట్ 4-50 మెటూరు కెమికల్స్ 11-65

నగదుజాబితా:- సెక్యూరిటీలు భారత ప్రభుత్వబాణాలు 4 1/2 శాతం 1985) 98-00 4 1/2 శాతం (1988) 99.90 మద్రాసు ప్రభుత్వబాణాలు 4 1/4 శాతం (1970 92-80 4 1/4 శాతం 1972 87-25. 4 1/2 శాతం (1974) 87-50

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 147-00 ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 137-50 పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-71

మగర్స్:- అం. ధా 10-70. కాపెరి 87-00. ఇండి 28-25. కెసిపి 21-50 మెసూరు 16-25

రబ్బర్:- ఫ్లోలాస్ 4-85 మలంకరా 16-87 కాంగిరి 26-25. వైకుంఠం 88 20.

టీ- దేవపోలా 28-60. హైలెయూరియా 13-12' హెల్యాండ్ 14-52 కాన్ మ్ 26-00 పార్క్‌సైడ్ 25-12 పిరి మేడ్ 28 0 యునైటెడ్ నీలగిరి 18-87

కాఫీ- కాఫీ ల్యాండ్స్ 16-90 రాజేంద్ర 11-00

లెక్ సెయిల్స్- లేంగనూరుఉలెన్ 262.20 బకింగ్‌హామ్ 284.00 కొయంబత్తూరు కాటన్ 163-40 కొయంబత్తూరు వయోనిక్ 194-00 ధరంజీ 172-00. మెటూరు 188-00 ప్రిమియర్ 248-00 రాజలక్ష్మి 78-00 వాసంత 212-00. వెంకటేశ్వర 184-00

సిమెంట్స్:- ఏసీసీ 10-10.

కెమికల్స్:- ఫ్యాక్స్ 8-50 తిరువాన్కూరు కెమికల్స్ 1-12

టాస్ స్టోర్స్- స్టాండర్డ్ డిస్టిలరీస్ 10-00 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ 168-00

మిశ్రమజాబితా:- బిస్కెట్ 266-10 కార్బొరండమ్ 174.00 మద్రాసు రబ్బర్ 7-50 ప్యారీ కన్‌స్ట్రక్షన్ 2-41 క్యాలికో ఇండియా 111-00 లెక్ టూల్స్ 101-00 యునైటెడ్ బ్రెవెరీస్ 18-09 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్స్ 175-70.

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్ నవంబరు 11

నగర నూనెగింజల మార్కెట్‌లో అమురాలు అముదం వేరుసెనగ వేరుసెనగనూనె ధరలు పెరుగుదల ధోరణి కనబరచాయి మిల్లర్లవద్దనుండి భారీ ఎత్తున డిమాండు రావడంతోనూ మార్కెట్‌లో నిల్వలు కొరతగా ఉన్నందున ఈ పెరుగుదల కొంతవరకు కారణమని తెలుస్తున్నది.

కొటేషన్లు:-

అముదాలు 120-00 అముదం 27-50 వేరుసెనగ 188-00 వేరుసెనగనూనె 86-70 వేరుసెనగపిండి 85-00

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ

బొంబాయి, నవంబరు 10

నేడు బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం మందకొడిగా సాగింది. చేట ముగింపుధరలు ఇంచుమించు క్రిందట ముగింపుధరల పాయిలోనే ఉన్నాయి.

టీల్స్‌లో వ్యాపారం మందకొడిగా సాగింది ఆర్డినరీ ఇండియన్ బ్రాండ్ బాటాలధరలు క్రిందట ముగింపుధరల పాయిలోనే ఉన్నాయి

లెక్ సెయిల్స్‌లో స్టాండర్డ్ మిల్స్ బాటాలధర స్వల్పంగా తగ్గుదల చూపగా కెనోమిల్స్ బాటాలధర స్వల్పంగా తగ్గింది. కొంబాయి డైయింగ్స్ బాటాలధరలో మార్పు లేకపోగా స్వదేశీ కోహినూర్ మిల్స్ బాటాల ధరలు స్వల్పంగా తగ్గాయి

మిశ్రమ జాబితాలో కమలనీలి రేయాన్స్ బాటాల ధర స్వల్పంగా పెరుగుదల చూపగా ఇండియన్ డైస్టఫ్ బాటాల ధర స్వల్పంగా తగ్గింది ప్రీమియర్ ఆటో 71.70 వద్ద ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ బాటాల ధర 206.60వద్ద స్థిరపడగా వోల్టాస్ బాటాల ధర స్వల్పంగా తగ్గింది టాటా ఇంజనీరింగ్ టాటా కెమికల్ పిడియాస్టిమ్ పోయెటెడ్ సిమెంట్ బొంబాయి బర్మా (పొగడి, బాటాల ధరలు తగ్గుదల చూపగా వెస్టర్న్ ఇండియా టోబాకో బాటాల ధరలో మార్పు లేదు.

ముగింపు ధరలు (నవంబరు 11)

స్టీల్స్:- టాటా ఆర్డినరీ 140-00

ఇండియన్ బ్రాండ్ 24-08

లెక్ సెయిల్స్:- బొంబాయి డైయింగ్ 68-00 సెంచురీ ఇండియా 44-50 యునైటెడ్ కాఫీ 1-06 కోహినూర్ 262-00 స్టాండర్డ్ 866-00 స్వదేశీ 191-50

మిశ్రమ జాబితా:- అపోలోటెడీ సిమెంట్ కంపెనీ 160-25 కేలాపూర్ మగర్ 188-00 బొంబాయి బర్మా హైదరాబాద్ 42-00 బొంబాయి పల్లోలీ 1-40 ఇండియన్ కాపర్ 2-62 కెమికల్ రేయాన్స్ 864-40 హిందుస్థాన్ మోటార్స్ 14-64 ప్రీమియర్ ఆటో 71-70 ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 206-50 ఇండియా 18-12 కాకా కెమికల్ 18 92 కాకా లోకోమోటివ్ 207-50 వోల్టాస్ 189-50 ముకుంద్ బ్రాస్ 18-84 భగవాన్ 188-75 కాకామిల్స్ 40-25 బర్మా సిమెంట్ 10-82 కాకాపూర్ 15-84

కాకా అయిల్స్ 44-00 బాల్‌చంద్ నగర్ 149-00 విమల్ 190-00

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలోల గ్రాముల తూకం

గురువారం, 11-11-1965

తెల్ల జొన్నలు	70-00	80-00
పచ్చ జొన్నలు	64-00	66-00
సమపు	120-00	130-00
కందులు	98-00	101-00
ఎర్రకందులు	90-00	92-00
పెసలు	91-00	97-00
మినుములు	82-00	85-00
శనగలు	164-00	168-00
ఉలవలు	60-00	62-00
వేరుశెనగ	83-00	58-00
మిరప	270-00	84 -00
చింతపండు	140-00	285-00
ఉల్లిగడ్డ	28-00	86-50
గోధుమలు	116-00	18 -00
ఎర్రగోధుమలు	110-00	112-00
మక్కగోధుమలు	110-00	120-00
కుసుమలు	100-00	105-00
నువ్వులు	170-00	205-00
యిలాతివేరుకు	185-00	160-00
పెసర్లు	150-00	185-00
ఆముదాలు	115-00	120-00
ప్రత్తిగింజలు	75-00	80-00
పెద్దకందిపప్పు	129-00	133-00
చిన్నకందిపప్పు	116-00	119-00
మినప పప్పు	101-00	108-00
పెసరపప్పు	102-00	127-00
పిరిపెసరపప్పు	122-00	125-00
ధనియాలు	270-00	800-00
దీనియాలిశాయ	114-00	122-00
మూకె (10కిలోలు)	——	----

బొంబాయి మార్కెట్

గురువారం, 11-11-65

కెంపు రెడి	808-50
లవంగాలు	410-00
పుదీన	98-00
పొదరపం	7800-00
కర్పూరం	27-00
మిరియాలు	218-00
కొబ్బరిమూకె	59-00

మూకెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	69-00
నిజాం	99-00
కొరమాండల్ రెడి	91-50
అవిరె చిన్నవి	74-00
అవిరె పెద్దవి	75-00
ఆముదాలు (కుబాసీ)	55-00
ఆముదాలు పెద్దవి	58-75
వేరుసెనగ మూకె	85-50
అవిరె మూకె	80-25
ఆముదం (మొదటి)	25-00
ఆముదం (రెండవ)	22-75

భూగోళ పటాల తయారీకి త్వరలో కొత్త అమెరికన్ ఉపగ్రహం

కేప్ కెనడీ (ఫ్లోరిడా) నవంబరు 11

అమెరికా ఒక కొత్త ఉపగ్రహాన్ని భూమిచుట్టూ తిరిగే కక్ష్యలోకి ప్రయోగించింది భూగోళపటాన్ని ఇదివరకెన్నడూ తయారు చేయనంత కచ్చితంగా తయారు చేసే చంద్రలోక యాత్రాకౌశల పాడు పనిగడుతుందే కేంద్రాల పేర్పాటుకు తగిన ప్రవేశాలను ఎన్నికచేయడానికి దీన్ని యోగించి చేస్తున్నారు

ఈ ఉపగ్రహం బరువు 885 పౌండ్లు దీనికి ఆర్బిటింగ్ జియోడిటిక్ -1 అని పేరు పెట్టారు భూమి కి 692 మంచి 1114 మైళ్ల ఎత్తుల మధ్య ఇది భూగోళం చుట్టూ తిరుగుతున్నది

ఈ ఉపగ్రహంలో అతిశక్తివంతమైన టెలిస్కోపులు ప్రిజమ్ కక్ష్యలకు సాధనాలు భూగోళపు మన నౌకాదళం ఈ విధంగా పాడా విడి చేయకుండా జాగ్రత్తగా మెలకవతో వుండటంవల్ల పాకిస్తాన్ ఇలాంతరామి "మాజీ" పాకిస్తాన్ నౌకాదళం మనకు ఎటి వమ్ము కలుగ చేయలేక పోయాయని ఆయన అన్నారు ద్వారకా రేవుపై బాంబులు వేసి స్వల్పంగా నష్టం కలిగించటం తప్ప పాకిస్తాన్ నౌకాదళం మరేమి చేయలేక పోయిందనీ భారత నౌకాదళ యుద్ధ నౌకలు పర్యవసన్నర్థంగా వుండడమే యిందుకు కారణమని కూడా ఆయన పేర్కొన్నారు

బొంబాయిలో నౌకాదళంకాలాక నౌకా నిర్మాణకేంద్రాన్ని కూడా దర్శించిన విషయంగురించిరావుతూ వైస్ అడ్మిరల్ ఆర్. కె. దాన్ని అభివృద్ధి చేయుస్నారనిచెప్పి ఇంతవరకూ జరిగిన అభివృద్ధికి సంతోషాన్ని వెలిబుచ్చారు నౌకలను కొనుగోలు చేయటమంటే అర్థంతోకూడినదనీ నౌకాదళ అవసరాలనుతీర్చటంతో క్రమంగా పురోగమించాలని ఆయన అన్నారు అయితే అవసరమైనపుడు నౌకాలను యెదుర్కొనాడికి సిద్ధపోయే కొత్త నౌకలనూ నౌకాదళం పొందుతుందని ఆయన చెప్పారు భారతదేశం తన నౌకలను తానే నిర్మించుకోవలసిన అవసరంవుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ విషయంలో ఇంతకు ముందే అంకురార్పణ జరిగిందని అంటూ దేశంలో ఎక్కువ నౌకా నిర్మాణ కేంద్రాలు నౌకాదళ నౌకల నిర్మాణ భారతన స్వీకరించే కాలంలో అంతే దూరంలేదని. ఆయన చెప్పారు.

నౌకాదళ సౌకరంవద్ద జరిగిన పత్రికా సమావేశంలో కమాండర్ కృష్ణన్ మాట్లాడుతూ లీక్ చీఫ్ పెటీ ఆఫీసర్ రామ్‌నాథ్ కూ పై ఎడ్మిరల్ బోమన్ కాప్ పేన పతకాలను బహూకరించారు కమాండర్ కృష్ణన్ సరళంలో పాటు యిచ్చిన ప్రశంసా పత్రంలో దృఢ నిశ్చయంతో. ఆయన తన కార్యక్షేత్రాలను నిర్వర్తించాడనీ. అన్నకూల పరిస్థితులలో కూడా ఆయన తన విధ్యుక్తి గొప్పగా పోషించాడనీ. ఆయన పడవపడి వర్షీస్ ఉన్నత సంప్రదాయాలకు అనుగుణంగా వుందని పేర్కొనబడింది. చీఫ్ పెటీ ఆఫీసర్ రామ్‌నాథ్ కు పతకంతో పాటు యిచ్చిన ప్రశంసా పత్రంలో ఆయన ప్రదర్శించిన విధి నిర్వహణలో అద్భుత శ్రద్ధా భక్తులనూ ధైర్య సాహసాలనూ, సమయస్ఫూర్తిని ప్రదర్శించి యితరులకు మార్గదర్శకంగా నడుచుకున్నాడని పేర్కొన్నారు.

పారిశ్రామిక సంబంధాలపై వచ్చేనెల సదస్సు

హైదరాబాద్. నవంబర్ 11

యజమానులు, ఉద్యోగులకు ఉపయోగ పడడానికి "అత్యవసర పరిస్థితి కాలంలో పారిశ్రామిక సంబంధాలు" గురించి చర్చించేందుకుగాను సదస్సు నొకదాన్ని యేర్పాటుచేయాలని, హైదరాబాద్‌లో కార్మికుల విద్యా ప్రాంతీయ కేంద్రంనిర్మ యించింది. ఈసదస్సు డిసెంబరు 18నుంచి 20 తేదీవరకుమూడు రోజులు జరుగుతుంది.

డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ ఈ సదస్సుకు అధ్యక్షుడుగా వుంటారు. వైజాగ్ కళాశాలలో లెక్చరర్ శ్రీ జగన్ మోహన్ రావు ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం.లింగం, ఇండియన్ నేవల్ స్టేట్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సత్యజిత్ జీ తదితరులు పారిశ్రామిక సంబంధాల యంత్రాంగం, శ్రేణీకరణ నిర్ణయాలను గురించి ప్రత్యేక పత్రాలు చదువుతారు.

సర్వశ్రీ మహాదేవ్ సింగ్, ఎస్ బి గిరి గోవిందాచార్, జి సంజీవరెడ్డి మహమ్మద్ మొహిదీన్ టి అంజయ్య ఎం. ఎం హసీం జి వెంకటస్వామి, ఎన్. ఎం. రామస్వామి, కె ఎల్. సుబ్రహ్మణ్య అయ్యర్ కార్మిక నాయకులు ఈ సదస్సులో పాల్గొనడానికి ఆహ్వానించారు దీనిలో పాల్గొనడానికి పబ్లిక్ రంగంలో యేర్పాటు చేయబడిన సంస్థల ప్రతినిధులనూ. యజమానుల ప్రతినిధులనూ, విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులనుకూడా ఆహ్వానించారు.

ఈ సదస్సులు అందరూ పాటుపడు కాన

అధిక సంఖ్యలో చైనా నుండి శరణార్థుల రాక

న్యూఢిల్లీ, నవంబరు 11

చైనానుంచి కాంటోనీకుల రాక మరల అధికమైంది.

కాంటోనీకులకు సహాయం చేయటానికి 1958లో ప్రత్యేకంగా యేర్పాటు చేయబడిన కాపాస్సీ అధికారి ప్రకటించిన సంఖ్యనుబట్టి జనవరి 1 నుండి అక్టోబర్ 31 వరకు మొత్తం 8 569 మంది చైనానుంచి తప్పించుకొని అతనివద్దకు వచ్చారనీ కాంటోనీకులు రాకపోయారు 1962లో తప్ప ఇతరత్ర ముందెన్నడూ చైనానుండి ఇంతమంది కాంటోనీకులు రాలేదు 1962లో 6 266 మంది కాంటోనీకులు వచ్చారు.

1960లో 3 161 మంది; అతర్వాత సంవత్సరంలో 3 623 మంది కాంటోనీకులు రాగలిగింది.

చైనా కమ్యూనిస్టులు యిచ్చిన విపాలము పుచ్చుకొని వచ్చిన కారణి దీనిలో చేర్చలేదు

గత సెప్టెంబరు నెలలో 491 మంది మకావోనుంచి తప్పించుకుని పారిపోయి వచ్చారు.

అమెరికన్ సంస్కృత పండితుడు డాకర్ హోరేస్ హోల్మెస్ మృతి

వాషింగ్టన్, నవంబరు 11

ప్రముఖ అమెరికన్ సంస్కృత పండితుడు ప్రాచ్య విద్యావేత్త డాక్టర్ హోరేస్ హోల్మెస్ తన 60వ ఏట శనివారం ప్రమదరు రోజాడు జార్జిటౌన్ యూనివర్సిటీ అస్పత్రిలో మరణించారు

అమెరికన్ కాంగ్రెసు (పార్లమెంటు) లైబ్రరీ ప్రాచ్య విజ్ఞాన విభాగానికి ఈయన ముఖ్యాధికారిగా ఉంటున్నారు

విదేశాలలో అమెరికాకు గల అనేక కాన్సిలేట్ భవనంతో పాటు ప్రజ్ఞాన్వితంగా లమ. ప్రాచ్య పత్రులను కాంగ్రెసు లైబ్రరికి సేకరించి వాటిని రూపొందించటంలో డాక్టర్ హోల్మెస్ ప్రధాన భూమిక నిర్వహించారని వారి సహచరులు తెలుపుతారు.

గత సెప్టెంబర్‌లో ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర్ 11

గత సెప్టెంబరు నెలలో రూ 70 8 కోట్లు విలువగల సరుకులు ఎగుమతి చేయబడినాయి క్రిందటి నెల ఎగుమతులన్న ఇది రూ 8 5కోట్లుఅధికం అయితే గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో ఎగుమతులన్న ఇది రూ 2 కోట్లు తక్కువ 1964 సెప్టెంబర్ నెలలో రూ 72.8 కోట్లు విలువగల సరుకులు ఎగుమతి చేయబడినాయి.

సెప్టెంబర్ నెలలో పాకిస్తాన్‌తో పోరాటం ప్రారంభం కావటంతో సరిహద్దు ప్రాంతాలలో ఎదురయ్యే కష్టాల వల్లా దేశపు ఎగుమతులు స్వల్పగిల్లు కావుని భయపడటం జరిగింది అయితే దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు మొదలైనవారు మంచి పటుదలతో, ఉత్సాహంతో గొప్పగా కృషి చేయటంతో ఈ కష్టాలు అధిగమించటం జరిగింది. కారు గొప్పగా పాటుపడడం ఎగుమతులు పెంపొందించటానికి తీసుకున్న చర్యలు అమలు పరచటంలో ఎగుమతిదారులు గొప్పగా సహకరించటం మొదలైన కారణాలవలన సెప్టెంబర్ నెలలో ఎగుమతులు ఈ స్థాయికి అందుకున్నాయి. అదేవిధంగా, పౌరకార్యాలయాలలోని పని కారు, రేవు అధికారులు కష్టపడి పని చేసి సౌకర్యాలలో వస్తువుల రవాణా కొనసాగేటట్టు చేశారని, ఈ క్లిష్ట పరిస్థితులలో కూడా విదేశ వ్యాపారం కొనసాగేటట్టు సహాయపడినారు.

దేశంలో చక్కెర ఉత్పత్తి 60 లక్షల టన్నుల పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 11

1964-65 సంవత్సరంలో చెరుకు గానుగ పనులు కాలంలో 1965 అక్టోబరు 31 లో ఇది పూర్తయింది 32 60 లక్షల టన్నులు పంచదార ఉత్పత్తయిందని. ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కాలుకు పంచదార పరిశ్రమకై కార్యాలయంవారు నిన్న ఒక ప్రకటన జారీ చేశారు. ఇంతకు ముందెన్నడూ పంచదార ఇంత ఎక్కువగా ఉత్పత్తి కాలేదు. గత సంవత్సరం ఉత్పత్తిన్న ఇది 6 61 లక్షల టన్నులు అధికం. గత సంవత్సరం 65.66 లక్షల టన్నులపంచదార తయారైంది ఇంతకు ముందు 1960-61 లో పంచదార ఉత్పత్తి కాలాలధికంగా వుంది ఈయేడు దాదాపు అన్ని రాష్ట్రాలలో నూ పంచదార ఉత్పత్తి అధికంగా వుంది అయితే బిహారు ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర మద్రాసు ఆంధ్ర ప్రదేశ్ మైసూర్ రాష్ట్రాలలో ఉత్పత్తి మరి అధికంగా వుంది. ఈ ఆరు రాష్ట్రాలలోనూ కలిపి మొత్తం 6 16 లక్షల టన్నులపంచదార అధికంగా ఉత్పత్తి అయింది.

నగరంలో దువ్వూరి 70వ జయంత్యుత్సవం

హైదరాబాద్ నవంబర్ 11(ఎస్ఎస్) మునిసిపల్ 'కవితోత్సవ' దువ్వూరి రామిరెడ్డి 70వ జయంత్యుత్సవం గత మంగళవారంనాడు ఇక్కడ విజయనగరంలోని వేణుగాన సంఘంవారు జరిపారు.

ప్రముఖ రచయిత విమర్శకుడు శ్రీ శ్రీనివాస ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఉత్తమ కవితలు వ్రాయడానికి దువ్వూరి రామిరెడ్డిలో మూర్తీభవించాయని అన్నారు కొలదిమంది అనగా కొట్టు నట్టు 'కవితోత్సవ' కేవలం కవిమాత్రమే కాక కార్యదక్షత, కూడా కలిగి వుండటమే కాక కార్యదక్షత కూడా కలిగి వుండటమే కాక కార్యదక్షత కూడా కలిగి వుండటమే కాక కార్యదక్షత

ఆంధ్రప్రదేశ్‌తో సహా అయిదు రాష్ట్రాలలో పశుగ్రాసం గిడ్డంగులు

ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలపై మంత్రి సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 11 (పి టి ఐ)

ఉత్పత్తి దారులుకేక్ వ్యాపారస్థులు లేదా మిల్లర్లనుండి నిర్బంధంగా లెవీ వసూలు చేయరాదని నూతన పథకంపై ముఖ్యమంత్రులందరు అంగీకారం తెలియజేసారని ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు పార్లమెంటులో వెల్లడించారు.

శ్రీ గోదెముర్తిహరి ఇంకా ఇతర 11మంది పత్రికలు ప్రవేశపెట్టిన కాలింగ్ అటెన్షన్ నోటీసుకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం రాజ్యసభలో ఈ వివరాలను పార్లమెంటులో పైవిధంగా పేర్కొన్నారు.

దేశంలో ఉత్పత్తి తగ్గడంగోధుమతుల ఉత్పత్తి దారులు లేక వ్యాపారస్థులు లేదా మిల్లర్లనుండి నిర్బంధంగా లెవీ వసూలు చేయరాదని నూతన పథకంపై ముఖ్యమంత్రులందరు అంగీకారం తెలియజేసారని ఆహారమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు పార్లమెంటులో వివరించారు.

వర్షాభావంవల్ల పంటల దిగుబడి తగ్గడం వల్ల ఎదుర్కొనవలసిన ఆంధ్రప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాష్ట్రాలలో సుమారు గిడ్డంగులను నెలకొల్పనిశ్చయించినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

మైసూర్ రాష్ట్రంలో ఆహారధాన్యాల గురించి శ్రీ ముల్కా గోవిందరెడ్డి సమర్పించిన ప్రశ్నలకు సమాధానంగా ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవడం ఇలాంటి వాటి నిల్వలకు ప్రాధాన్యం ఇవ్వకూడదని మంత్రి అన్నారు.

వివిధరాష్ట్రాలు లెవీ సేకరణకు అవలంబించిన వేర్వేరు మార్గాలను కూడా ఆయన వివరించారు.

భారత రాష్ట్రాలయిన గుజరాత్, మైసూర్ యు. పి రాష్ట్రాలకు మిగులురాష్ట్రమైన వర్షాభావం వల్ల పంటలు దెబ్బతిని సుధ్యప్రదేశ్ రాష్ట్రానికి ధాన్యాల సరఫరాలు స్వల్పమంగా సాగుతున్నాయని ఆయన చెప్పారు.

జెమ్‌షెడ్పూర్ సమీప ఫ్యాక్టరీలో ప్రేలుడుతో ఇద్దరి మరణం

జెమ్‌షెడ్పూర్ నవంబర్ 11 (పి టి ఐ)

నేటి పరిశ్రమలో ఉపయోగించే ద్రవ్య పదార్థాలను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలో ప్రేలుడు సంభవించిన ఫలితంగా ఇద్దరు కార్మికులు మరణించారు. మరి ముగ్గురు గాయపడ్డారు. ఇక్కడకు సమీపంలో కల జుగ్‌సాయ్ ఫ్యాక్టరీలో నిన్న ఈ దుర్ఘటన జరిగింది. ప్రేలుడు సంభవించడానికి కల కారణాలపై దర్యాప్తు జరుగుతున్నది.

ఇప్పుడు బాల్చీనిండా వున్న బట్టలను 15 పైసలకే తెల్లగా చేసుకోండి

క్రొత్త 1 గ్రామ్ అల్యూమినియమ్ పౌయిల్ ప్యాకెట్‌లోనున్న టినోపాల్‌ను మీరు వాడి చూశారా? ప్యాకెట్‌కు ఇంచుమించు 15 పైసలు అర్థ మాత్రమే అవుతుంది. మరియు అది బాల్చీ నిండావున్న బట్టలన్నిటినీ-షర్టులు, చీరలు, రవికలు, ట్రౌజర్లు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైన వాటిని తెల్లగా చేయును. టినోపాల్ వైజ్ఞానిక పద్ధతిలో, హాని కలుగకుండా, నూలు మరియు రయాన్ బట్టలను తెల్లగా చేయును.

ఇవ్వేళే, మీ కోసం టినోపాల్ ప్యాకెట్ కొనుక్కోండి!

టినోపాల్ అన్నింటికన్న అధికంగా తెల్లగా చేయును

బిన్వాడ్ గైయిగి సిమిటెడ్,
పి.బి. నెం. 4651, బొంబాయి-1 సిలర్.

Shilpi S.G. 37 TEL

కరాచీ నుండి మన దౌత్య సిబ్బందిని రప్పించడానికి చర్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 11 (పి టి ఐ)

కరాచీలోని భారత హైకమిషనర్ కార్యాలయోద్యోగులలో సగంకంటే ఎక్కువ మందిని వారికుటుంబసభ్యులతో సహా స్వదేశానికి రప్పించడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది.

భారత దౌత్యోద్యోగుల భద్రతకు తగిన హామీలు ఇవ్వడంలో పాకిస్తాన్ ప్రభుత్వం విఫలమైన కారణంగా కేంద్ర ప్రభుత్వం పై నిర్ణయానికి వచ్చింది.

భారత హైకమిషనర్ కార్యాలయోద్యోగులు, వారి కుటుంబ సభ్యులు స్వదేశానికి వెళ్ళగలరని పాకిస్తాన్ ప్రభుత్వం విధించిన ఆంక్షలు తొలగిస్తే ఉన్న సంప్రదించుకొని వలసివచ్చినా కేంద్ర ప్రభుత్వం పాకిస్తానేను కోరింది.

రాంచీ ఫ్యాక్టరీలో పాక్ అనుకూల శక్తులు

అగ్ని ప్రమాద కారణాలపై దర్యాప్తు సాగుతున్నట్లు మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ నవంబరు 11 (పి టి ఐ)

రాంచీలోని భారీ ఇంజనీరింగ్ పరిశ్రమ భారీ ఫ్యాక్టరీలో కొన్ని పాకిస్తానీ అనుకూల యాత్రశక్తులు "పనిచేస్తున్నాయని పరిశీలనలు వెలువడ్డాయి" శాఖ ఉప మంత్రి శ్రీ మిశ్రా నేడు రాజ్యసభలో చెప్పారు.

ఇటీవల ఫ్యాక్టరీలో వరుసగా అగ్ని ప్రమాదాలు సంభవించాయి. వీటిపై దర్యాప్తు జరిగినదీ ఏమి వెలడ్డదని శ్రీ సి సి కుంతా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అయనపై విధంగా అన్నారు. ఈ దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నట్టు ఆయన చెప్పారు.

గత ఆగస్టు 26వ తేదీన అగ్నిప్రమాదం జరగడానికి కారణమని అనుమానంపై ఒక వ్యక్తిని అరెస్టుచేయడం జరిగిందని దానిపై విచారణ జరుగుతున్నదని మంత్రి చెప్పారు.

జాన్సన్‌ను హత్యచేస్తామని బెదరించినవ్యక్తి అరెస్టు

న్యూయార్క్ నవంబర్ 11

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ను హత్య చేయగలమని బెదరించిన ఒక వ్యక్తిని నిన్న అరెస్టు చేసారు. జాన్సన్‌నూ ఆయన భార్యనీ హత్యచేస్తామనీ, వారి కుమార్తె లూసీని అపహరిస్తామనీ బెదరించిన మరి ఇద్దరికి న్యాయస్థానం శిక్షలు విధించింది.

1966-67వ సంవత్సర రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి 78 కోట్లు

కేంద్ర సహాయం హెచ్చింపునకై అభ్యర్థన చేసే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 11

రాబోయే 1966-67వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 78 కోట్ల పెట్టుబడితో రాష్ట్ర ప్రణాళిక రూపొందించింది. ఈ మొత్తంలో కేంద్రం నుండి 50 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం 28 కోట్ల రూపాయలను సమకూర్చుకోవలసి ఉంటుంది.

అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో పై వివరాలు వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం 28 కోట్ల రూపాయల పెట్టుబడి సమకూర్చుకోవడం కష్టసాధ్యమైనందున కేంద్రం హామీనిచ్చిన 50 కోటలను హెచ్చించాలని ఈ పాలక ప్రణాళిక సంఘంతో జరిగే చర్చలలో కోరవచ్చునని తెలుస్తున్నది.

పొదుపు చేయవలసినదిగా జనబాహుళ్యాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన పథకం రాష్ట్రప్రభుత్వం వనరుల సమీకరణకు కొంతవరకు తోడ్పడగలదని భావిస్తున్నారు.

ముఖ్యమంత్రి ఆర్థికమంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆర్థిక ప్లానింగ్ శాఖ కార్యదర్శులతో సహా 16 మంది అధికారులతో కూడినబృందం ప్రణాళికా సంఘంతో చర్చలకుగాను ఈనెల 14 వ తేదీ ఢిల్లీ వెళ్ళనున్నది. ఈ చర్చల అనంతరం రాష్ట్ర ప్రణాళికకు తుది రూపం ఏర్పడుతున్నది.

78 కోట్ల పెట్టుబడితో రూపొందించిన రాష్ట్ర ప్రణాళిక ముసాయిదాలో బాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం చేరలేదు. విద్యుత్తు సరఫరాకు 38 కోట్లు, మైనర్ ఇరిగేషన్‌తో సహా వ్యవసాయరంగానికి 15 కోట్లు కాల్కులేటింగా కేటాయించారు. భారీ మధ్యతరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు 6 కోట్లు, పరిశ్రమలకు 340 లక్షలు కేటాయించారు.

విద్యారంగానికి కేటాయించిన ఐదు కోటలలో కోత ఉండబోదని అధికార ప్రతినిధి చెప్పారు.

వచ్చే ప్రణాళికానంతానికి ఆహార రంగంలో స్వయం సమృద్ధి

సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 11 (యు ఎన్ ఐ)

ప్రభుత్వం ప్రమత్తం తీసుకొంటున్న నిర్మాణాత్మక చర్యల ఫలితంగా నాలుగవ ప్రణాళిక అంతానికి దేశం ఆహార విషయంలో స్వయంపోషణ సాధిస్తుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ డి సి శర్మ ప్రశ్నలకు సమాధానంగా భారత పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ నిర్ణయాన్ని వివరిస్తూ అప్పులుమంజూరు చేయడంలో ఈసంస్థ అవలంబించే పూర్వాన్వయ క్రమాన్ని వివరీకరించారు.

విదేశమారకం అవసరమయ్యే సందర్భాలలో ప్రధాన వస్తువుల దిగుమతి వ్యవహారాలపరంగా అనుమతించిన కేసులన్నిటినీ ఈసంస్థ పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

లాభపాటిగా పనిచేసేసంస్థలకూ, వెనుకబడిన ప్రాంతాలసంస్థలకూ ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

వ్యవసాయ పరికరాలు ఉత్పత్తిచేయడానికి ప్రైవేట్ రంగంలో కొలబోల్పబోయే సంస్థలకు ప్రాధాన్యం ఇస్తామని శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నించగా లేదని మంత్రి చెప్పారు.

ఇంతవరకు 226 కోట్ల రూపాయల మేరకు రుణాలను ఈ సహాయ సంస్థ మంజూరు చేసిందనీ, ఇందులో 156 కోట్లు విడుదలకూడా జేశారనీ శ్రీ వి. ఆర్. బసప్పకు అయన తెలియజేశారు.

పింజోర్ లోని హిందూస్థాన్ మెషీన్ టూల్స్ సంస్థ 60 లక్షల రూపాయల అప్పుకోసం సహాయ సంస్థకు పెట్టుకొన్న దరఖాస్తు మంజూరుకాకపోవడం వల్ల ఒక సంవత్సరంనుంచి ఆక్కడ పని నిలచి పోయిందని శ్రీ కపూర్ సింగ్ ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తాను శ్రద్ధ వహిస్తానని మంత్రి హామీఇచ్చారు.

నేపాల్, సింహళాలు చైనాకుఅనుకూలంకావు

లోక్‌సభలో స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 11 (పి టి ఐ)

పాయిదా పడిన ఆఫ్రో-ఆసియా దేశాల మహాసభకు సంబంధించిన కొన్ని అంశాలపై సింహళ, నేపాల్ దేశాలు చైనాను సమర్థించాయనడం పొరపాటని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్ సభలో అన్నారు.

ఈ మహాసభను గురించి విన్నఆయన లోక్ సభకు సమర్పించిన ప్రకటనపై వచ్చిన ప్రశ్నలకు ఆయన జవాబు చెప్పారు.

ఆఫ్రికా దేశాలు కూడా వెళ్ళకూడదని చైనా కాంక్ష. అయినప్పటికీ నేపాల్, సింహళ దేశాలుఅక్కడకు వెళ్ళాయి. ఈ రెండు దేశాలుతోనూ మనవి సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయని ఆయన అన్నారు.

అల్జీర్స్‌లో ఈ రెండు దేశాలు చైనాను సమర్థించినందువల్ల వల్ల వీటితో సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి ప్రభుత్వ విదేశాంగ విభాగాన్ని పునః పరిశీలిస్తుందా అని శ్రీ మధులిమాయే ప్రశ్నించారు.

అల్జీర్స్ మహాసభ జాయిదా పడడం వల్ల చైనా దౌత్యరంగంలో విజయం పొందిందని భావించడానికి వీలులేదని అత్యధిక దేశాలు మహా సభబరిగాలనే కోరాయని శ్రీ హెచ్ పి జామన్‌కు ఆయన చెప్పారు. ఆసియా దేశాల జాయకులకు మహా సభకు హాజరుకావడానికి వీలులేక పోవడం; పలు దేశాలు జాయిదా పడిందని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఉస్మానియా ఉర్దూ ఎం.ఏ.(ఫైనల్) పరీక్షలు

హైదరాబాదు, నవంబరు 11

1966 మార్చి-ఏప్రిల్ లోనూ, 1967 మార్చి - ఏప్రిల్ లోనూ జరుగబోవు ఉర్దూ ఎం.ఏ (ఫైనల్) పరీక్షలో నాలుగవ ప్రశ్నా పత్రం కింద చదువవలసిన పుస్తక రచయిత 'ఇక్బాల్' అని కాకుండా ఒక ప్రకటనలో తెలియజేశారు.

నగరంలో హిందీ సాయంకాల పాఠశాల ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 11 (ఎ ఎన్ ఎస్)

నగరంలో హిందీ మాతృభాష కాని వారికి హిందీ నేర్పడానికి యాభైకి పైగా ప్రాంతాలలో ఉర్దూ హైయర్ సెకండరీ స్కూళ్ళలో "ప్రథమ" మొదలుకొని "కోవిదా" వరకు సాయంకాల హిందీ తరగతులు ప్రారంభమైనాయి.

Printed by K. R. Pattabhirami at the Chronicle Press, Secunderabad, for the Proprietors at the Chronicle Press, Secunderabad. Managing Editor & Publisher K. R. Nandan, M.R.E., Editor Gora Sastry.

అస్సామ్ సరిహద్దులలో కాల్పులలో నలుగురు పాక్ సైనికుల మృతి

షిల్లాంగ్, నవంబరు 11 (పిటిఐ)

అస్సామ్-తూర్పుపాకిస్తాన్ సరిహద్దులలోని దుర్గాయ్ ప్రాంతంలో పాకిస్తానీ పేలు నిన్న నిష్కారణంగా కాల్పులు జరిపిన కారణంగా నలుగురు సైనికులు ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పులలో నలుగురు పాకిస్తాని సైనికులు మరణించారు. మరి ఏడుగురు గాయపడ్డట్టు అధికారవర్గాలద్వారా తెలిసింది.

నేటి ఉదయం తిరిగి పాకిస్తానీలు కాల్పులు ప్రారంభించి ఉదయం 11 గంటల వరకు కొనసాగించారు.

పియాలీ కోట రంగంలో శత్రు సైనికులు రెండుసార్లు కాల్పులు జరిపారు మన సైనికులు ఎదురు కాల్పులు జరిపగా ఒక పాకిస్తానీ సైనికుడు గాయపడ్డాడు.

ఇండియా ఆక్షేపణ

ఈ నెల 6, 8 తేదీలలో పాకిస్తానీకు విమానాలు మన గగనసీమను అతిక్రమించడంపట్ల తీవ్రనిరసన తెలుపుతూ పాకిస్తాన్ హైకమిషనర్‌కు ఇండియా ఒక లేఖ అందజేసింది.

ఈ చర్యలకు వివరణ చెప్పవలసిందిగా ఇండియా ఆ లేఖలో కోరింది.

బంగారు బాండ్లలో పెట్టుబడి ప్రచారానికి నగరంలో కమిటీ

హైదరాబాద్, నవంబరు 11

జాతీయ బంగారు బాండ్లలో పన్నుకులచేత పెట్టుబడి పెట్టించే విషయం పరిశీలించడానికై శ్రీ పన్నాలాల్ పిటీ కార్యాలయంలో నేడు హైదరాబాద్, సికిందరాబాదు నగరాలలోని వివిధ వాణిజ్యసంస్థల ప్రతినిధుల సమావేశం జరిగింది. హైదరాబాదు నగరానికి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి రాష్ట్రపతి జాతీయ బంగారు బాండ్ లో జరిపవలసిన పన్నుకులచేత బంగారాన్ని పొదుపు పెట్టించడానికై ఒక ఉద్యమాన్ని నిర్వహించడానికి సమావేశం ఈ కింది వారిలో ఒక సంఘాన్ని నియమించింది.

అధ్యక్షుడు శ్రీ పన్నాలాల్ పిటీ కన్వీనర్లు శ్రీ కె. సీతయ్యగుప్త (ఎ.ఎల్.ఎ) శ్రీ సత్యనారాయణగుప్త సభ్యులు శ్రీయుతులు బద్రీలాల్ గుప్త, చగన్‌విజయవర్గీ తోకర్జీలాల్జీ కపాడియా ఎర్రం సత్యనారాయణ సోమా వెంకటేశ్వరరావు రామకృష్ణ ధూత్, బద్రీనారాయణ్ రతీ

ఉస్మానియా వార్షిక స్నాతకోత్సవం

హైదరాబాదు, నవంబరు 11

ఉస్మానియా విశ్వవిద్యాలయవార్షిక స్నాతకోత్సవం 1965 డిసెంబర్ 26 వ తేదీ సాయంకాలం 5 గంటలకు యూనివర్సిటీ లాండ్ స్కేప్ గార్డెన్స్‌లో జరుగుతుంది. ప్రజాశాసనసభ్యుడు ప్రొఫెసర్ వి. కె. ఆర్. వి రావు స్నాతకోపన్యాసం చేస్తారు.

ఉత్కల్ ప్రాంతంలో 48 మంది నాగా విద్రోహుల అరెస్టు

ఇంఫాల్, నవంబర్ 11 (పిటిఐ)

ఉత్కల్ వద్ద డివిజన్ ప్రాంతంలో 48 మంది నాగా విద్రోహులను మణిపూర్ రైఫిల్స్ దళం నేడు అరెస్టు చేసింది.

దేశ ఆర్థిక వ్యవస్థలో సహకారోద్యమానికి ప్రముఖ స్థానం

నగరంలో చర్చా గోష్ఠిని ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి శ్రీ డే అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 11

ఆంధ్రప్రదేశ్‌లో సహకారోద్యమం రాష్ట్రానికే కాకుండా రాష్ట్రానికి పత్రికలు చెప్పినట్టుగా ప్రతిభతో నడిచిన దామాషాలో అభివృద్ధి చెందలేదని కేంద్ర సహకారోద్యమ సమాఖ్యాభివృద్ధి శాఖమంత్రి శ్రీ యస్ కె డే నేడిక్కడ అన్నారు.

"సహకారోద్యమం ద్వారా పోషణం సాధన" అనే అంశంపై నగరంలో ఏర్పాటైన చర్చా గోష్ఠి ప్రారంభించిన సందర్భంలో శ్రీ డే పై విధంగా అన్నారు. అఖిల భారత సహకార సహకార సమాఖ్య సందర్భంగా హైదరాబాద్ కేంద్ర సహకార సంఘం ఈ చర్చా గోష్ఠి ఏర్పాటు చేసింది.

వ్యవసాయ పరిశ్రమలు ఆధునీకరించడం ద్వారా ఆహారధాన్యాలు పెంచుకొని ఇండియా ప్రస్తుతం నిర్వహించడానికి అనుసరిస్తున్న ఆర్థిక వ్యవస్థలో సహకారోద్యమానికి ప్రముఖ స్థానం కలదని శ్రీ డే చెప్పారు.

సహకారోద్యమం విజయవంతం కావడం సహకారోద్యమ కార్యకర్తల స్వయంకృషి, వారి పాలనా పద్ధతులపై ఆధారపడిఉందని అయనఅన్నారు.

స్వయం పోషణ రంగానికి చెందిన కొన్ని శక్తులు ప్రజాధనాన్ని దగాచేయకుండా అరికట్టినప్పుడు సహకారోద్యమం పరుచిత పాత్ర నిర్వహించగలదని కేంద్ర మంత్రి అన్నారు. పట్టణాలలోలేని పై పోషణ రంగానికి, సమస్యాన్ని జాతీయం చేయడమనే కమ్యూనిస్టు సిద్ధాంతానికి మధ్యేమార్గంగా సహకారోద్యమానికి విశేష ప్రాధాన్యతకలదని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో సహకారోద్యమం ప్రముఖపాత్ర నిర్వహించవచ్చునని శ్రీ డే అన్నారు.

ఆర్.టి.సి. చైర్మన్ శ్రీ వి. బి రాజు అతిథ్యాత ప్రసంగిస్తూ సర్వభారత నిర్మాణంలో సహకారోద్యమానికి ప్రముఖపాత్ర లేకపోవడానికి సహకారోద్యమ పై శిక్షణానికి, సిద్ధాంతాలకుమధ్య సమన్వయం లోపించడమే కారణమని అన్నారు. సహకారోద్యమంలో అధికారుల జోక్యాన్ని అరికట్టాలని చెబుతూ సహకారోద్యమానికి పెట్టుబడి అడిగారు. అటు కమ్యూనిస్టులు తమ సిద్ధాంతాల కోసం దుర్వినియోగ పరచకుండా అరికట్టడం ముఖ్యావసరమని చెప్పారు సహకారోద్యమం ఆశయాలు పుష్టంగా లేనికారణంగా ఈసమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని శ్రీ రాజు అన్నారు.

గోవామంత్రి వర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం ఓటమి

పాంజిమ్ నవంబరు 11 పిటిఐ

శ్రీ బండోడ్కర్ నాయకత్వాన గోవా మంత్రిమండలిపై ప్రతిపక్షమైన యునైటెడ్ గోవన్స్ పార్టీ ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం అసెంబ్లీలో వీగిపోయింది.

రూ. 10 లకే రేడియో

బేటరీ సెల్సుతో పనిచేసే ట్రాన్సిస్టర్ రేడియో. అన్ని భాగాలూ గ్యారంటీ గల జపాన్ తయారీ, మంచి రంగు బార్లు ఎక్కడైనా వినొచ్చు. ప్రతి శ్రోతకు చక్కగా వినిపించే పూర్తి యివ్వబడును. మా గ్రామీణ ప్రచారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్ మీరు పొందవచ్చు. పోస్టింగ్ పోస్టేజీ రూ. 2-50 అదనం. కోలుకేసు ఉచితం వి. పి. పి. కి రాయండి. నచ్చనిచో పొమ్ముజా వసు చేయబడును.

AMERICAN TRADING AGENCY,
Durgiana (R-13) Amritsar.

ట్రెయినింగు

నైలకు 120 నుండి 220 రు జీతములు గల టెలిఫోన్ ఆపరేటర్లగను, టెలిగ్రఫిస్టులుగను విగ్నలర్స్‌గను అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను P.U.C, H.S.C S.S.L.C andMatric Passed or failed (boys andgirls) కు శిక్షణ ఇవ్వబడును రు. ఎం ఓ పం పి న ప్రాస్పెక్టస్ అప్లికేషన్ ఫారము ఆడ్రెస్సుకు పంపబడును.

Principal, B.T. & T.T. College
Brodipet, Guntur-2 (Regd By Govt.)
(R-3495)

ఆకాశవాణి — ఆదివారం 14-11-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 మా కీర్తనావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలితసంగీతం 7-30 అమరవాణి 7-45 ఓంకార్ బాబ్ భాకూర్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 వందే గురవం 8-30 మహాభారతం తెలుగు 9-00 బడోదా లోకులకు 10-00 పర్యంకదలల కార్యక్రమము 11-00 ప్రసార సమాప్తి.

మ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 ప్రాదేశిక సంగీత 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం 3-00 బాలిక (విజయవాడనుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వారి 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 విజయవాడ వారి 6-15 హిందీయ వార్తలు 6-25 ప్రముఖాంశాలు 6-30 వ్యవసాయిక విషయాలు 6-35 తెలుగులో వార్తలు 6-45 ధర్మరథం 7-30 సమస్యాపూరణం (విజయవాడ నుండి రిలే) 7-45 నెహ్రూ ఆదేశించిన సహకార సూత్రాలు 8-00 పుస్తకాల అర్థ్యత సంధాత వండితి నెహ్రూపై రూపకం 8-45 పరిచయ 9-00 ఆంగ్లములో వార్తలు 9-10 ఉర్దూలో వార్తలు 9-20 ప్రసారణ మాచార, ప్రసార సమాప్తి.

9-00 "జనని జన్మభూమి" బాలిక 4-00 ప్రసారసమాప్తి.

సా 6-30 స్థానిక ప్రకటనలు 6-35 అనంతమాదల సంగీతరూపకం రచన: విశ్వనాథ సత్యనారాయణ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పద్యపఠనం 6-15 తెలుగు వార్తలు 6-25 ప్రముఖాంశాలు (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యవసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వారి 7-30 వాకువచ్చిన సహకారోద్యమం 8-00 పుస్తకాల అర్థ్యత సంధాత సూపకం (హైదరాబాద్ నుండి రిలే) 8-20 ప్రకటనలు 8-45 విశాఖ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-05 నిశాసంగీత 9-30 సహకార పనులపై హిందీ రూపక ముఖపుకు తెలుగు హిందీ మాతృభాషకు వార్తలు 10-00 వైద్య సంతమ్మ 10-30 ఆంగ్లములో వార్తలు 10-30 జాతీయ సమాచారం, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ 6-30 సుప్రభాతం 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 మా కీర్తనావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంతీయ వార్తలు 7-30 పాటలు 7-45 మధుర సంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మరిల్లు 9-00 ప్రసార సమాప్తి.

మ 12-30 వి. వనంతమ్మ 1-00 రంగవల్లి హైదరాబాద్ నుండి రిలే 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ మాచార, ప్రసార సమాప్తి.

5-00 "జనని జన్మభూమి" బాలిక 4-00 ప్రసారసమాప్తి.

సా 6-30 స్థానిక ప్రకటనలు 6-35 అనంతమాదల సంగీతరూపకం రచన: విశ్వనాథ సత్యనారాయణ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 పద్యపఠనం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రముఖాంశాలు (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యవసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వారి 7-30 వాకువచ్చిన సహకారోద్యమం 8-00 పుస్తకాల అర్థ్యత సంధాత సూపకం (హైదరాబాద్ నుండి రిలే) 8-20 ప్రకటనలు 8-45 విశాఖ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-05 నిశాసంగీత 9-30 సహకార పనులపై హిందీ రూపక ముఖపుకు తెలుగు హిందీ మాతృభాషకు వార్తలు 10-00 వైద్య సంతమ్మ 10-30 ఆంగ్లములో వార్తలు 10-30 జాతీయ సమాచారం, జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

285.6 మీ (1180 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)

సా 5-30 నుండి రా 8-30 వరకు

83.42 మీ (3600 కిలోహెర్ట్జ్)
(హైదరాబాద్ నుండి)

సా 5-30 హైదరాబాద్ [illegible] ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

6-00 హైదరాబాద్ ఎ వరకు 8-30 పుష్ప 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీ 1140 కిలోహెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మ 12-30 హైదరాబాద్ ఎ వరకు 2-10 గానమధ ఎమ్. ఎస్. సుబ్బలక్ష్మి 2-20 హైదరాబాద్ ఎ వరకు 4-00 సాయంసమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సా 5-30 హైదరాబాద్ ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వారి 7-30 వాకువచ్చిన సహకారోద్యమం 8-00 పుస్తకాల అర్థ్యత సంధాత సూపకం (హైదరాబాద్ నుండి రిలే) 8-20 ప్రకటనలు 8-45 విశాఖ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-05 నిశాసంగీత 9-30 సహకార పనులపై హిందీ రూపక ముఖపుకు తెలుగు హిందీ మాతృభాషకు వార్తలు 10-00 వైద్య సంతమ్మ 10.30 ఆంగ్లములో వార్తలు 10-30 జాతీయ సమాచారం, జనగణమన, ప్రసార సమాప్తి.

ఆ వర్జీనియా రుచిని ఆస్వాదించండి!

శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు యొక్క సంపూర్ణమైన కమ్మదనమును రవి చూడండి. హైకోర్టు సిగరెట్ విలువగా ఎంత మంచిదో మీరే గమనించండి. హైకోర్టు సిగరెట్లు కొరకు అడగండి...సొగసైన కొత్త ప్యాకెట్‌లో లభించుచున్నవి.

ఆ వర్జీనియా పొగాకును రవి చూడండి!

హైకోర్టు వజీర్ సుల్తాన్ ఉత్పత్తి

CINT. 8 TEL

ఎండ్రిన్ పెట్టి పెద్దపులి వధ

శ్రీకాకుళం నవంబరు 11

బలిష్టు మయిన ఒక పెద్దపులిని యిచ్చట మమాలు 26 మైళ్ళలోయున్న ఆరికొ తగూడెం గ్రామం పరిసరాలలో వున్న అడవిలో "ఎండ్రిన్" అనే విషం పెట్టి చంపివేయటం యిచ్చటకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

యీ పులిని కొంచెంగా తెలుగులు 4 అంగుళముల పొడవు ఉన్నట్లు చెప్పబడుతుంది.

గుంటూరులో హవల్దార్ పోతరాజుకు ఘన సన్మానం

గుంటూరు నవంబరు 11 (పిటిఐ)

ఆంధ్ర యువకులు సైన్యంలోచేరి దేశరక్షణకు పోరాడవలెనని హవల్దార్ పోతరాజు పిలుపిచ్చారు.

గుంటూరులోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఆయనకు ఇక్కడ మనంగా స్వాగతం పలికాయి.

ఇటీవల జరిగిన పోరాటంలో పాల్గొని పాకిస్తాన్ వెడగొట్టిన హవల్దార్ పోతరాజు దేశరక్షణ దళాలలో ఆంధ్రుల సంఖ్య లాభించినా లేదన్నారు. యువకులు కాలవలసిన గురించి ప్రతి దళాలలోని ఎన్నో స్థానాలు పోతగా సంపాదించుకొన్న స్